శ్రీ వెంకటరాయుడు మెమోరియల్
ఇండస్ట్రియల్ ట్రెయినింగ్
ఇన్‌స్టిట్యూట్ (I. T. I.)
కాకినాడ — 533 001.
డ్రాఫ్స్‌మన్ (సివిల్), టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్ మరియు పైపులింగ్ కోర్సులకు దరఖాస్తులు కోరబడుచున్నవి.
ఆఖరు తేదీ: 27-9-1980

HYDERABAD EDITION
★
హైదరాబాదు
శనివారం
27—9—1980
ANDHRAPATRIKA
Regd. No. H/HD/231.
Posted to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాద్ ఎడిషన్
సంపుటం : 67
సంచిక : 176
పుటలు : 6
వెల: 35 పైసలు

ఇదిభద్రతేకాదు ఆదాయంకూడా.....
మహేంద్ర వారి కామధేను సేఫ్‌జిడ్ పథకంలో మదుపు
మీ జీవితకాలానికాకుటుంబ ప్రతినెలా 18/- వడ్డీలాభాలుపొందుచూ మీ జీవితకాలమంతా మీకుమీరు మీకుటుంబానికి నిరంతరం భద్రత అందుతుంది.
వివరములకు:
మహేంద్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్
గూడూరు.524 101

పాకిస్తాన్ నాయకత్వంతో

ఇరాన్, ఇరాక్ దేశాలకు ఇస్లామిక్ శాంతి బృందం

న్యూయార్కు, సెప్టెంబరు 26: ఇస్లామిక్‌సంస్థ పంపే సౌహార్ద్ర శాంతి బృందం తమ దేశం సందర్శించడానికి ఇరాక్, ఇరాన్ అంగీకరించినట్లు పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ ఆగాషాహి నేడు ఇక్కడ ప్రకటించారు.

ఇస్లామిక్ సంస్థ అధ్యక్షుడైన పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ జియావుల్‌హక్ శాంతి బృందానికి నాయకత్వం వహిస్తున్నారు. ఇస్లామిక్ సంస్థ ముఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ హబీబ్ చాటీ కూడా ఈ బృందంలో వుంటారు.

ఇదిలా ఉండగా ఇరాన్‌తో జరుపుతున్న యుద్ధంలో ఇరాక్‌సైన్యం, వైమానికదళం నేడు మరికొన్ని విజయాలను సాధించినట్లు ఇరాక్ ప్రకటించింది. అబదాన్‌లోని ఇరాన్ చమురు శుద్ధి కర్మాగారంపై దాడులు కొనసాగాయి.

20 ఇరాన్ విమానాలు కూల్చివేయబడినట్లు, తాము 3విమానాలను కోల్పోయినట్లు ఇరాక్ సైన్యం ప్రకటించింది. వందలాది మందిని కైదీలుగా పట్టుకున్నారు. ఇరాన్ శిబిరం నుండి 19 టాంకులు అనేక తుపాకులను పట్టుకున్నట్లు కూడా తెల్పారు.

ఇరాన్ ప్రధాన నరుకు రవాణారేవు బ్రాంషార్ చుట్టూ భారీ ఎత్తున పోరాటం జరుగుతున్నట్టు టెహరాన్ నుండి వార్త వచ్చింది. ఇరాకీ సేవలను ఇరాన్‌సేనలు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి.

గత 24 గంటలలో ఇరాన్ 72 ఇరాకీ విమానాలు, మూడు హెలికాప్టర్లు, 14 టాంకులు మునుగు నని ధ్వంసం చేసినట్టు ప్రకటింప బడింది.

సరిహద్దు వెంబడి వివిధ ప్రాంతాలలో పోరాటంలో ఉభయ పక్షాలలో చాలా మంది మరణించినట్లు ప్రకటన పేర్కొన్నది. కొన్ని ప్రాంతాలలో ఇరాన్ భూభాగంలోకి ఇరాకీలు చొచ్చుకుని వచ్చినట్లు ఈ ప్రకటనలో అంగీకరించారు.

ఇరాన్ విమానాలు కుర్కుక్, మోసుల్ నగరాలపై మళ్ళీ దాడులు జరిపినట్లు బాగ్దాద్‌లో ఇరాకీ అధికారులు తెల్పారు. నిన్నరాత్రి ఇరాన్ విమానాలు ఇరాక్‌ప్రధాన రేవు బస్రాపై మళ్ళీ దాడి జరిపాయి. యుద్ధం ప్రారంభమైన నాటి నుండి బస్రా నగరంలో 200 మంది మరణించినట్లు 500 మంది గాయపడినట్లు ఒక అధికారి ఒకరు తెల్పారు.

ఇరాన్—ఇరాక్ యుద్ధంపై అత్యవసరంగా చర్చించాలని నమితి ప్రధాన కార్యదర్శి శ్రీ వాల్డ్‌హెమ్ భద్రతామండలిని కోరారు.

బస్రాపై మంగళవారం ఇరాన్ జరిపిన దాడిలో గాయపడి మరణించినట్లు తెల్పబడిన ఏడుగురు భారతీయులు జీవించే ఉన్నారని న్యూఢిల్లీలో అధికార రీత్యా ప్రకటింపబడింది.

ఈ బాంబుదాడిలో 10 మంది భారతీయులు మరణించారు.

ఇరాక్ వైమానిక దళానికి చెందిన విమానాలు నేడు టెహరాన్ నూనెశుద్ధి కర్మాగారంపై బాంబులు వేసినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

ఇరాకీ సైన్యం యుద్ధంలో ఓడిపోయిందని ఇరాన్ అధ్యక్షుడు శ్రీ అబ్దుల్ హసన్ బనిసదర్ శ్రీ ఖొమేనీతో సమావేశానంతరం టెహరాన్ రేడియోలో మాట్లాడుతూ తెల్పారు. శ్రీ ఖొమేనీ అంతకుముందు రేడియోలో మాట్లాడుతూ తాను మరణించినట్లు బాగ్దాద్ రేడియో వెలువర్చిన వార్త అబద్ధమని తెలియ జేశారు.

పవిత్ర కృష్ణవేణీమాత

కృష్ణ పుష్కరాలు ప్రారంభం

విజయవాడ, సెప్టెంబరు 26: ఉత్సాహ, భక్తిపూరిత వాతావరణంలో కృష్ణపుష్కరాలు ప్రారంభమైనాయి. ఈరోజు పుష్కరుని ప్రవేశ సాయంకాలం అయినప్పటికీ ఉదయంనుండే వేలాది స్త్రీ పురుషులు ఇక్కడ కృష్ణానదిలో పవిత్ర స్నానాలు చేశారు. మధ్యాహ్నం ఒంటిగంటవరకూ చెదురుమదురుగా వచ్చి స్నానం చేసి వెడుతూనే వున్నారు.

దుర్గా స్నానఘట్టం వద్ద 30 వేలమందికి పైగా స్నానం చేయగా, ఇతర రేవులలో మరో 20 వేల మంది స్నానం చేశారు.

దుర్గాస్నాన ఘట్టం వద్ద స్త్రీలకు పురుషులకు విడివిడిగా స్నాన ఘట్టాలు కేటాయించినప్పటికీ అన్ని రేవులలోనూ అంతాకలిసే నేడు స్నానాలు చేశారు. దుర్గాస్నానఘట్టం వద్ద అడ్డు ఏర్పాటు చేశారు. కృష్ణానదిలో నీరు బాగా తక్కువుంది. (నవాహంలేదు: దానితో స్నానఘట్టంలో నీరు మురికిగా అవుతోంది.

ప్రకాశం బరాజు దిగువన వున్న కృష్ణవేణి స్నానఘట్టం విశ్వేశ్వర స్వామి స్నాన ఘట్టం, విజయకృష్ణ స్నాన ఘట్టాల వద్ద నీరు అసలు లేదు. అక్కడ నాటు వడలను అడ్డుగా ఏర్పాటుచేశారు.

సాగర్ నుండి నదీ జలాలను విడుదల చేయడం, దుర్గా స్నానఘట్టం వద్దఅడ్డుగా ఏర్పాటుచేసిన పంట్లను అప్పుడప్పుడు వెనక్కిజరిపి కొత్తనీరు ప్రవేశింపచేయడంద్వారా పరిశుభ్రం చేయడం అవసరమని పలువురు కోరుతున్నారు.

ధాన్యం మద్దతు ధర పెంపు: పరిశీలించి నిర్ణయం

బెంగుళూరు, సెప్టెంబరు 26: ఖరీఫ్ పంటలకు అధికధరలు నిర్ణయించే అంశంపై కేంద్ర ప్రభుత్వం వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ రావు బీరేంద్ర సింగ్ నేడు చెప్పారు.

వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణయ సంఘం తన సవరించిన నివేదికను సమర్పించింది వారం రోజుల్లో నిర్ణయం జరుగుతుందని ఆయన విలేకరులతో అన్నారు.

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలనే విషయం ఇంతకు ముందే కేంద్రం అంగీకరించిందని ఎరువుల ధరలు పెరిగినందు వల్ల రైతులపై పడిన భారానికి పూర్తి పరిహారం సమకూరుస్తామని ఆయన చెప్పారు.

ప్రతిపక్ష నాయకులపై హక్కుల తీర్మానం ప్రతిపాదనకు నోటీసు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాద్, సెప్టెంబర్ 26: తమపై ప్రతిపాదింపబడిన హక్కుల తీర్మానంపై అభిప్రాయాలు వెలిబుచ్చడానికి అవకాశం యివ్వనందుకు ప్రతిపక్ష సభ్యులు శుక్రవారం ఉదయం తీవ్ర గందరగోళం చేయడంతో, శాసనసభ సమావేశం అర్ధ గంటసేపు వాయిదా పడింది.

అంతకుముందు సభలో కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీ ఎస్. ఆల్వార్‌దాస్, శ్రీ వల్లప రెడ్డి శ్రీనివాసులురెడ్డి 24వ తేదీ బంద్ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు తమను అటకాయించి శాసనసభ సమావేశానికి అంతరాయం కలిగించడం ద్వారా సభా హక్కులకు భంగం కలుగ జేశారని ఆరోపిస్తూ హక్కుల తీర్మానం ప్రతిపాదించారు. తీర్మానం అనుమతి పొందేందుకు పాలకపక్షం సభ్యులు తమ వాదనను వినిపించినంతసేపు ప్రతిపక్ష సభ్యులు అడ్డువడుతూ వచ్చారు. మమూరు గంటసేపు సభలో గందరగోళం జరిగింది.

సోమవారం హక్కుల తీర్మానంపై తన తీర్పు ప్రకటించే ముందు ప్రతిపక్ష సభ్యులు తమవాదాన్ని తెలుపడానికి అవకాశం ఇస్తామని అధ్యక్షస్థానంలో ఉన్న ఉప సభాపతి శ్రీ కె. ప్రభాకరరెడ్డి పదేపదే హామీ ఇచ్చినప్పటికీ ఫలితం లేకపోయింది.

ఉభయ పక్షాల వారు ధర్మ సందేహాల పరంపరతో ముందుకు వచ్చారు. అప్పటికే కాలాతీతం అయిందని ఉప సభాపతి మరో అంశంలోకి వెళ్లారు. ఒక సావధాన తీర్మానంపై విద్యాశాఖమంత్రి శ్రీ భవనం వెంకట్రామారెడ్డి ప్రకటన చేసిన అనంతరం హక్కుల తీర్మానంపై తమ వాదాన్ని వినిపించడానికి అవకాశం యివ్వాలని మార్క్సిస్టు పార్టీ నాయకుడు శ్రీ పి. సుందరయ్య, జనతా నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి, బి. జె. పి. నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు, శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు, శ్రీ పి. జనార్దన రెడ్డి ప్రభృతులు పట్టుబట్టారు. ప్రతిపక్షాల సభ్యులు ఒక్క పెటున మాట్లాడటం ప్రారంభించడంతో సభలో ఏమీ వినిపించలేదు. శ్రీ సుందరయ్య వేదికపైకు నడిచారు.

తీవ్ర గందరగోళం ఏర్పడే సరికి ఉపసభాపతి శ్రీ కె. ప్రభాకర రెడ్డి సభను అర్ధగంటసేపు వాయిదా వేసినట్లు ప్రకటించారు. తమవాదం చెప్పే అవకాశం యివ్వాలని, లేకపోతే పాలక పక్షం సభ్యుల ప్రసంగాలు పత్రికలలో ప్రచురించ బడకుండా వాటిని సభ రికార్డు నుండి తొలగించాలని ప్రతిపక్ష సభ్యులు గందరగోళం చేశారు.

సభలో పలుసార్లు బి. జె. పి. నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ఉపసభాపతికి మధ్య తీవ్ర వాగ్వివాదం నడిచింది. సభా కార్యక్రమంలోని 168వ నిబంధన క్రింది హక్కుల తీర్మానాన్ని లేవనెత్తడానికి తాము అంగీకరించామని శ్రీ ప్రభాకరరెడ్డి ప్రకటించారు. తీర్మానం నకలును ముందు తమకు ఇవ్వకపోవడం నిబంధనలను ఉల్లంఘించినట్లు కాగలదని శ్రీ వెంకయ్య నాయుడు వాదించారు.

హక్కుల తీర్మానాన్ని సరాసరి హక్కుల సంఘానికి తాము నివేదించ వచ్చని, అయితే సభ్యుల అభిప్రాయం వినేందుకు సభలో అవకాశం ఇచ్చామని, సోమవారం తీర్పు ఇచ్చేముందు ప్రతిపక్షాల వాదనను వింటామని శ్రీ ప్రభాకరరెడ్డి పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది.

ఒక దశలో శ్రీయుతులు జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు, శోభనాద్రీశ్వరరావు తీవ్రంగా ప్రసంగాలు చేస్తూ, బల్లలు గుద్దారు. శ్రీవెంకయ్యనాయుడునుశ్రీయుతులు వోంకార్, పి. జనార్దనరెడ్డి, ఎస్. జైపాల్ రెడ్డి కూర్చోబెట్టవలసి వచ్చింది. తీవ్ర ఆగ్రహావేశాలతో సభ ప్రతిధ్వనించింది.

సభ తిరిగి 12 గంటలకు సమావేశమైనప్పుడు తమ వాదాన్ని చెప్పే అవకాశం ప్రతిపక్షాలకు యివ్వాలని మార్క్సిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య తిరిగి ఉప సభాపతి శ్రీ ప్రభాకర రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సభవారి ఆమోదంతో అప్పుడు ప్రతిపక్ష సభ్యులు హక్కుల తీర్మానంపై తమ వాదాన్ని వినిపించారు.

ఉదయం ప్రశ్నోత్తరాల అవంతరం కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ ఆల్వార్ దాస్ ప్రతిపక్ష సభ్యులపై హక్కుల తీర్మానం ప్రతిపాదించడానికి అనుమతి కోరుతూ ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లిందనే భీతితో ఈ తీర్మానం ప్రతిపాదించవలసి వచ్చిందని అన్నారు.

రోగడ 10 రోజులు సభను ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందని, లోక్‌దల్ సభ్యుడు శ్రీ వడ్డె శోభనాద్రీశ్వరరావు ఎదురు ప్రశ్న వేశారు.

24వ తేదీ ఉదయం 8—15గంటలకు తాము సభకు వచ్చినప్పుడు, పాలక పక్షం సభ్యులను సభా ప్రాంగణంలోకి ప్రవేశించకుండా ప్రతిపక్ష సభ్యులు అటకాయించారని, సభలో గందరగోళం చేశారని శ్రీ ఆల్వార్‌దాస్ పేర్కొన్నారు.

సభలో గందరగోళం వల్ల ప్రజలకు నష్టం వాటిల్లిందని, తమకు ఆవేదన కలిగిందని, ప్రశాంతంగా సభలో ప్రవేశించడానికి రక్షణ లేకపోయిందని శ్రీ ఆల్వార్ దాస్ అన్నారు.

లోక్‌దల్ సభ్యుడు శ్రీ పి. జనార్దన

అసెంబ్లీలో గందరగోళం; అరగంటసేపుసభవాయిదా

రెడ్డి జోక్యం చేసుకుని, సభలో ఇబ్బందిపై హక్కుల తీర్మానం తెస్తే దేశంలో శాసనసభలు, పార్లమెంటు రద్దు కావలసి వుంటాయని అన్నారు.

కాంగ్రెస్ (ఐ) సభ్యులు శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి తీర్మానంపై మాట్లాడుతూ, 24 వ తేదీ సంఘటన మొత్తం సభా హక్కులకు భంగం కలిగించిందని అన్నారు. ప్రతిపక్ష సభ్యులు అప్పటికప్పుడు చేసిన సంఘటన కాదని, కోపోద్రిక్తులై చేసిన సంఘటన కాదని, ముందుగా పథకం వేసుకొని సభకు ఆటంకం కలుగజేశారని, అంతకుముందు రోజు జనతా నాయకుడు (శ్రీ జైపాల్ రెడ్డి చేసిన బెదిరింపు వల్ల అది స్పష్టం అవుతున్నదని (శ్రీ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ప్రతిపక్షాలు ఉద్దేశపూర్వకంగా సభలో పికెటింగ్ చేశారని ఆయన అన్నారు.

పాలక పక్షం సభ్యులు రాజ్యాంగబద్ధంగా విద్యుక్త ధర్మాన్ని నేరవేర్చడానికి రాగా,

(శివ పేజీ చూడుడు)

కలైడోస్కోప్

మీ నాన్నగారు మొన్న కంప్యూటర్ ద్వారా పరీక్ష చేయించుకున్నారు. జబ్బు లేపీలేవట. మెదడు మాత్రం కొద్దిగా తక్కువయిందట!

భారత్, యుగోస్లావియా మధ్య అయిదేళ్ల సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: దీర్ఘకాలిక ఆర్థిక సహకార ఒప్పందంపై భారత్, యుగోస్లావియా దేశాలు నేడు సంతకాలు చేశాయి. వచ్చే ఏడాదినుండి అంటే అయిదేళ్లపాటు ఈ ఒప్పందం అమల్లో వుంటుంది.

భారత వాణిజ్యమంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ, యుగోస్లావ్ విదేశీ వాణిజ్యమంత్రి శ్రీ కోటార్ తమ దేశాల తరపున సంతకాలు చేశారు. భారత ప్రధాని శ్రీమతి గాంధీ, ప్రస్తుతం మనదేశంలో పర్యటిస్తున్న యుగోస్లావ్ ప్రధాని శ్రీ కెస్లిన్ డురనోవిక్ కూడా ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి హాజరైనారు.

తర్వాత శ్రీమతి గాంధి విలేకరులతో మాట్లాడుతూ, ఉభయ దేశాలమధ్య ఫలప్రదమైన స్నేహ సంబంధాలు వున్నాయని అన్నారు.

నేడు కుదిరిన ఒప్పందంలో అనేక అంశాలతో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో సహకారం, విదేశాలలో సంయుక్తంగా ప్రాజెక్టుల నిర్మాణంకూడా వున్నాయి.

వ్యవసాయ పెట్టుబడుల రంగంలోకూడా సహకారానికి ఉభయ దేశాలు కృషిచేస్తాయి.

యుగోస్లావ్ ప్రధాని శ్రీ డురనోవిక్ మన దేశంలో మూడు రోజుల పర్యటనకు వచ్చారు. నేడు ఆయన శ్రీమతి గాంధీతో అర్ధగంట పాటు చర్చలు జరిపారు. తర్వాత ఉభయదేశాల ప్రతినిధి వర్గాల సమావేశానికి ఇరు దేశాల ప్రధానులు హాజరైనారు.

శ్రీమతి గాంధి, శ్రీ డురనోవిక్ తమ సమావేశంలో ప్రధానంగా అంతర్జాతీయపరిస్థితిని గురించి చర్చించారు. ఇరాన్—ఇరాక్ సంఘర్షణ ముఖ్యంగా ప్రస్తావనకు వచ్చింది. ఇరాన్—ఇరాక్ సంఘర్షణ పట్ల ఉభయులూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

భారత దేశానికి చిరకాల స్నేహితులైన రెండు దేశాల మధ్య సంఘర్షణ జరగడం పట్ల శ్రీమతి గాంధి విచారం వ్యక్తం చేశారు.

యూరప్‌లో, ముఖ్యంగా తూర్పు యూరప్‌లో పరిణామాల గురించి శ్రీ డురనోవిక్ భారత ప్రధానికి తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఆఫ్ఘనిస్తాన్, కంపూచియా గురించికూడా వారు చర్చించుకున్నారు.

నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థ నిర్మాణం, నిబంధ దేశాలు ప్రస్తుత దశాబ్దిలో ఎదుర్కోవలసిన పెద్ద సవాలని శ్రీమతి గాంధి యుగోస్లావ్ ప్రధానితో చెప్పారు. నిబంధ దేశాలు తమ మధ్య ప్రస్తుతం వున్న విభేదాలు తొలగించుకుని, సమిష్టిగా ఉజ్వల ఆర్థిక భవిష్యత్తు కోసం కృషి చేయగలని ఆమె విశ్వాసం వెలిబుచ్చారు.

నిబంధ ఉద్యమ పటిష్టత గురించి శ్రీమతి గాంధి అభిప్రాయాలతో యుగోస్లావ్ ప్రధాని ఏకీభవించారు. నిబంధ ఉద్యమ పటిష్టతకు ఉభయ దేశాలు కీలకమైన పాత్ర నిర్వహించవలసివున్నదని ఆయన చెప్పారు.

వచ్చేఏడాది ప్రారంభంలో భారతదేశంలో జరుగనున్న నిబంధ దేశాల విదేశాంగమంత్రుల సమావేశం గురించి కూడా శ్రీ డురనోవిక్, శ్రీమతి గాంధి చర్చించుకున్నారు.

యుగోస్లావ్ ప్రధాని నేడు భారత రాష్ట్రపతిని కూడా కలుసుకుని అరగంటసేపు గడిపారు.

నేటిరాత్రి యుగోస్లావ్ ప్రధానిగౌరవార్థం శ్రీమతి గాంధి విందు చేశారు. ఈ సందర్భంగా ఉభయ దేశాల నాయకులు చేసిన ప్రసంగాల్లో, అంతర్జాతీయ పరిస్థితి దిగజారడం పట్ల ఆందోళన వెలిబుచ్చారు. ఉద్రిక్తత తగ్గింపునకు నిబంధ దేశాలు నిర్మాణాత్మకమైన కృషి చేయాలని కోరారు.

అణ్వస్త్ర పోటీ ఉధృతం కావడం పట్ల శ్రీమతి గాంధి తమ ప్రసంగంలో ఆందోళన వెలిబుచ్చారు. కొన్ని దేశాలు మానవాళి భవిష్యత్తుతో చెలగాటమాడటాన్ని ప్రపంచ దేశాలు సహించరాదని ఆమె అన్నారు.

కేంద్ర సిబ్బందికి మరో వాయిదా డి. ఏ.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: ఈజులై 1 నుండి కేంద్రప్రభుత్వోద్యోగులకు మరో వాయిదా డి. ఏ. చెల్లించేందుకు కేంద్ర మంత్రివర్గం సమావేశం తన ఆమోదాన్ని తెలిపింది.

ఈ వాయిదా డి. ఏ. పొందే వారిలో నెలకు రు. 2750 లు అంతకుమించి జీతము తీసుకునేవారు కూడా వున్నారు. ఈ పెద్ద జీతాలు పుచ్చుకునే వారికి రు. 150లు అదనంగా మరో వాయిదా అడ్‌హాక్ డి. ఏ. యిస్తారు. అయితే రు. 2750ల లోపు జీతము తీసుకునే వారికి ఈ అడ్‌హాక్ డి. ఏ.ని జీతంతో సర్దుబాటు చేస్తారు.

కొత్తగా ఈ వాయిదా డి. ఏ. యివ్వడం వల్ల వర్తమాన ఆర్థిక సంవత్సరంలో మొత్తం రు. 41 కోట్లు అదనంగా ప్రభుత్వానికి ఖర్చవుతుంది.

గత కొద్దిమాసాలలో ఇలా డి.ఏ.పెంచడం ఇది మూడవసారి. జూన్‌లో పారిశ్రామిక కార్మికుల వినియోగ ధరుల ధరల సూచి 386 పాయింట్లకు చేరుకోవడం వల్ల ఇప్పుడు మళ్ళీ మరోవాయిదా డి. ఏ. ఇస్తున్నారు.

ఎస్. బి. సి. ఉద్యోగులకు అడ్‌హాక్ చెలింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26: ఈ ఏడాది ఫిబ్రవరి 9వ తేదీ నాటికి సర్వీసులో వున్న జనరల్ ప్రావిడెంట్‌ఫండ్ సంస్థ ఉద్యోగులకు, స్టేట్‌ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఉద్యోగులందరికీ 1979—80 అకవుంటింగ్ సంవత్సరానికి 15 రోజుల జీతానికి సమానంగా అడ్‌హాక్ మొత్తాన్ని చెల్లించాలని కేంద్రమంత్రి వర్గం నేడు నిర్ణయించింది. రు. 1600ల లోపు జీతము తీసుకునే వారు మాత్రమే ఈ మొత్తం పొందడానికి అర్హులవుతారు. రు. 750—రు. 1600 మధ్య జీతం తీసుకునేవారికి మాత్రము నెల జీతము రు. 750 మాత్రమనే ప్రాతిపదికన ఈ అడ్‌హాక్ మొత్తం లెక్కకడతారు.

రెగ్యులర్, పర్మనెంట్ లేదా టెంపరరీ ఉద్యోగులకు ఈ మొత్తమును చెల్లిస్తారు.

సోయజ్-38 భూమికి తిరిగి రాక

మాస్కో, సెప్టెంబరు 26: సోవియట్ యూనియన్ ప్రయోగించిన "సోయజ—38 అంతరిక్ష నౌక నేడు భూమికి తిరిగి వచ్చింది. ఈ నౌకలో ఒక సోవియట్ వ్యోమగామితో పాటు ఒక క్యూబా వ్యోమ గామిని కూడా పంపారు.

ఎన్నికలలో దామాషా ప్రాతినిధ్యం పద్ధతికి సిఫార్సు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: ఎన్నికలలో దామాష ప్రాతినిధ్యం పద్ధతిని ప్రవేశ పెట్టాలని, స్థానికసంస్థలకు ఎన్నికలు జరిపే వనిని ఎన్నికల సంఘానికి అప్పగించాలని ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ఎస్. ఎల్. షక్‌ధర్ సూచించారు.

ఎన్నికల పద్ధతిని, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసేందుకు శ్రీ షక్‌ధర్ సూచించిన చాలా చర్యలలో పైరెండు సూచనలు వున్నాయి.

వోటర్ల మండలి, సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ, గాంధి శాంతి సంస్థ ఎన్నికల సంస్కరణ గురించి నిర్వహించిన సదస్సులో శ్రీ షక్‌ధర్ ప్రసంగించారు. అభ్యర్థుల సంఖ్య తగ్గించడానికి ధరావతు మొత్తాన్ని పెంచాలని, రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకోసం పెట్టే ఖర్చుకు కూడా ఎన్నికల వ్యయం గరిష్ఠ పరిమితి నిబంధన వర్తింపచేయాలని ఆయన సూచించారు.

ఎన్నికల నిర్వహణకు విపరీతంగా ధనం వ్యయం అవడం గురించి ప్రస్తావించి, వ్యయం తగ్గించడం కోసం ఫోటోగ్రాఫులలో కూడిన వోటర్ గుర్తింపు కార్డులు, పోట్ల లెక్కింపుకు ఎలక్ట్రానిక్ రికార్డింగ్ యంత్రాలు ప్రవేశ పెట్టడానికి తాసీ చర్యలు తీసుకున్నామని శ్రీ షక్‌ధర్ అన్నారు.

1952 సం.లో సార్వత్రిక ఎన్నికలకు రూ. 10.50 కోట్లు ఖర్చయితే, 1980 సంవత్సరంలో కేవలం లోక్‌సభ ఎన్నికలకు రు52 కోట్లు ఖర్చు చేశామని ఆయన వివరించారు. మన దేశంలో ఎన్నికలకు విదేశాల నుంచి, బడా వ్యాపారుల నుంచి పెద్దఎత్తున ధనం అందుతున్నట్టు అందరూ భావిస్తున్నారని, ఎన్నికల ఖర్చుపై విధించిన పరిమితులను పార్టీలు, అభ్యర్థులు పట్టించుకోవడం లేదని శ్రీ షక్‌ధర్ అన్నారు.

ఇందువల్ల రాజకీయపార్టీలు, అభ్యర్థులలో ధనిక వర్గం ప్రయోజనాలు కాపాడే దోరణి ప్రబలిందని కూడా ఆయన విమర్శించారు.

రాజకీయ పార్టీలు ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలని ఒకవైపు కోరుతూనే ఇందుకు అనుగుణంగా ప్రవర్తించడం లేదని శ్రీ షక్‌ధర్ అన్నారు.

హిందీ నటుడు వినోద్ మెహ్రాపై విడాకుల దావా

బొంబాయి, సెప్టెంబరు 26: హిందీ సినీ నటుడు శ్రీ వినోద్‌మెహ్రా, తనభార్య శ్రీమతి మీనాకి ప్రతినెలా రూ. 4,200 ఖర్చుల నిమిత్తం చెల్లించాలని బొంబాయి సిటీ సివిల్‌కోర్టుజడ్జి శ్రీ జి. హెచ్. గుత్తల్ నేడు ఆదేశించారు.

భర్త తనను హింసిస్తున్నాడని ఆరోపిస్తూ శ్రీమతి మీనా విడాకులకు దరఖాస్తు పెట్టుకున్నారు. ఈ కేసు విచారిస్తున్న శ్రీగుత్తల్. శ్రీమతి మీనా దాఖలు చేసినఒక నోటీసుపై నేడు ఈ ఉత్తర్వు చేశారు. జడ్జి మంజూరు చేసిన రూ. 4,200 లోరు. 1200 నెలవారి ఖర్చులకు, రూ. 3000 ఇంటి అద్దెకారు ఖర్చులకు శ్రీవినోద్ మెహ్రా ఇవ్వవలసి వుంటుంది.

అమ్మకంపన్ను రెండవ సవరణ బిల్లు ఆమోదం

హైదరాబాదు, సెప్టెంబరు 26 రాష్ట్రంలో సాధారణ అమ్మకం పన్నులపై 10 శాతం చొప్పున సర్‌చార్జి విధించడానికి ప్రభుత్వానికి అధికారం కల్పించే సాధారణ అమ్మకంపన్ను రెండవ సవరణబిల్లుకు శాసనసభ శుక్రవారం నాడు ఆమోదం చింది. అయితే ప్రకటిత పన్నులు విషయంలో నాటి కొనుగోలు ధర, అమ్మకం ధరలో పన్ను, సర్‌చార్జి కలిపి నాలుగుశాతానికి మించని విధంగా సర్‌చార్జి తగ్గిస్తారు.

రాష్ట్రపతితో శ్రీమతి గాంధి చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26 ప్రధాని శ్రీమతి గాంధి శుక్రవారంసాయంత్రం రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకున్నారు. ఈ సమావేశం అరగంటసేపు జరిగింది.

రాష్ట్రపతి ఈనెల 30వ తేదీన రష్యా, బల్గేరియాల పర్యటనకు వెళ్తున్నారు.

రష్యా, బల్గేరియా నాయకులతో చర్చకు రాగల అంశాలగురించి శ్రీమతిగాంధి రాష్ట్రపతితో మాట్లాడినట్టు తెలుస్తున్నది.

నాయకత్వం సమస్యపై కొత్త పరిణామం ఏదీలేదు: చెన్నారెడ్డి

మద్రాసు, సెప్టెంబరు 26: నాయకత్వసమస్యపై కొత్త పరిణామాలేమీ లేవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి అన్నారు.

దక్షిణాది ప్రాంతీయ మండలి సమావేశానికి హాజరయ్యేందుకు ఇటివేంద్రం వెళుతూ మద్రాసులో ఆయన కాసేపు ఆగారు.

జాతీయ భద్రతాఆర్డినెన్సు—క్రిమినల్ ప్రాసీజర్ కోడ్ సవరణ ఆర్డినెన్సుల గురించి ప్రస్తావించగా ప్రభుత్వం నుండి ఇంకా పూర్తి సమాచారాలు అందలేదు. ఆర్డినెన్సులు వస్తున్నాయి. వాటిని అమలు చేస్తాం" అని ఆయన చెప్పారు.

డా. రెడ్డితో పాటు రెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి, జవుళి మంత్రి శ్రీ సి. దాస్ కూడా ఇటివేంద్రం వెళ్ళారు.

వచ్చే నెల మొదటి వారంలో నాయకత్వ సమస్యపై నిర్ణయం జరుగుతుందని సమ్మతివర్గం మంత్రి శ్రీ దాస్ చెప్పారు.

ప్రస్తుతం మంత్రులు, మాజీ మంత్రులు చాలామంది నాయకత్వంకోసం పోటీపడుతున్నారు, నిర్ణయం ఆలస్యం కావడానికి కారణం అదే అని శ్రీ దాస్ చెప్పారు.

పార్టీ అధిష్టానవర్గం ఏ నిర్ణయం చేసినా వివరికి డా. చెన్నారెడ్డినే కొనసాగించాలని కున్నా అసమ్మతివర్గం ఆ నిర్ణయానికి కట్టుబడి వుంటుందని శ్రీ దాస్ తెలిపారు.

నాయకత్వ సమస్యనిర్ణయం జరిగేలోగా శాసనసభ సమావేశం పూర్తయ్యే వరకూ సమ్మతి నర్సీయులు డా. చెన్నారెడ్డికి సహకరించగలరని ఆయన తెలిపారు.

శాసనసభ సమావేశాలు సెప్టెంబరు 29 నుంచి జరుగుతాయి.

అధిక ధరలపై కౌన్సిల్‌లో సభ్యుల ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 26: ధరల పెరుగుదల, రైతుల సమస్యపట్ల శాసనమండలిలో అధికార, ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళనను వ్యక్తపరచినా ధరలను అదుపు చేయలేనందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను అతి నిశితంగా విమర్శించారు.

ఇదే విషయంపై శుక్రవారం శాసన మండలిలో చర్చను ప్రారంభిస్తూ భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ నిత్యావసర వస్తువుల సంపిణి విధానాన్ని క్రమబద్ధం చేయాలన్నారు. ఈ వస్తువులు సరిగా సంపిణిని సర్వవేక్షించేందుకు గ్రామ స్థాయిలో అన్ని పార్టీలవారితో

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు

(ఆంధ్రప్రభ విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 26: రాష్ట్రంలో 1978 నుండి 1980వ సంవత్సరం మే నెలాఖరు వరకు 13,685 రోడ్డు ప్రమాదాలు సంభవించగా, 5953 మంది మరణించినట్లు రవాణాశాఖామంత్రి శ్రీ వి. వెంగళరెడ్డి తెలియజేశారు.

శాసనమండలిలో శ్రీ టి. వెంకటప్పయ్యకట్టడానికి తగు నివారణ చర్యలు తీసుకు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పై కాలంలో లేలిక వాహనాలు, భారీ వాహనాల ప్రమాదంలో 13,783 మంది గాయపడ్డారని చెప్పారు.

రోడ్ భద్రతకు సంబంధించిన విషయాలను పరిశీలించి, ప్రమాదాలను అరికట్టేందుకు రాష్ట్రస్థాయిలో రోడ్ భద్రతా మండలిని, జిల్లా స్థాయిలో మండలులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

భారీ వాహనాలను నడిపేందుకు లేలిక మధ్యరకపు మోటారు వాహనాలను నడపడంలో కనీసం రెండేండ్ల అనుభవం గల డ్రైవర్లకు మాత్రమే లైసెన్సులు ఇవ్వబడతాయని చెప్పారు. అయితే భారీ మోటారు వాహనాలను నడపడంలో డ్రైవర్లకు శిక్షణ ఇచ్చేందుకు పారిశ్రామిక శిక్షణా సంస్థలు ఒక కోర్సును నిర్వహించాలన్న సూచన పరిశీలనలో ఉన్నట్లు మంత్రి తెలిపారు.

లైసెన్సులు ఇచ్చే విషయంలో తగిన పరీక్ష జరపకుండా అధికారులు డబ్బు తీసుకుని లైసెన్సులు ఇస్తున్నారని శ్రీ వెంకటప్పయ్య ఆరోపించారు.

శ్రీ వెంకటప్పయ్య ఆరోపణను మంత్రి ఖండిస్తూ, తమ శాఖ చాలా నిజాయితీతో ఉన్నారనీ, సభ్యుడు అటువంటి సందర్భాలను తమ దృష్టికి తీసుకు వస్తే వారిపై తగిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు.

భారీ వాహనాలకు ఎలక్ట్రానిక్ స్పీడ్ కంట్రోలర్లను ఏర్పాటు చేస్తే తప్ప లైసెన్సులు ఇవ్వరాదని శ్రీ సూర్యప్రకాశరెడ్డి లారీ ప్రమాదాలు రాత్రిపూట హెచ్చుగా జరుగుతున్నాయి గనుక లారీల రాకపోకలను రాత్రివేళల్లో కొంత సేపు ఆపు చేయాలని శ్రీ శ్రీరామమూర్తి చేసిన సూచనలను మంత్రి తిరస్కరించారు.

WANTED

Bank లందు, వాణిజ్య శాఖలందు, Accountants, Bank Clerks, Cashiers, Junior Assistants ఉద్యోగములు పొందుటకు ప్రభుత్వము వారిచే నిర్వహించు పరీక్షలకు స్త్రీ, పురుషులకు 3 నెలల శిక్షణ ఇవ్వబడును. శిక్షణ కాలములో ప్రతి అభ్యర్థికి రు.150/- Scholarship ఇవ్వబడును. ఉచిత హాస్టలు వసతులు, పుస్తకములు లభించును. ఉత్తీర్ణులైన అభ్యర్థులు వారి విద్యార్హతలబట్టి ఉద్యోగములో నియమింపబడి నెలకు రు. 450—680 వరకు జీతమును పొందుదురు. విద్యార్హతలు : S. S. C. Passed to Degree.

ఖాళీలు : Banking : 200 Accountancy : 220.

Application మరియు Prospectus కొరకు రూ. 3 M. O. or Crossed Postal Order పంపి పొందవచ్చును.

గమనిక : శిక్షణ Postal మూలముగా కూడా గలదు.

Principal, I. A. T. T. College, (Govt. Regd. No 471) Koyambedu, Madras 600 107.

ఋణము లభించును

భూమి, భవనములు, థియేటర్, షెడ్డు, పరిశ్రమ, విల్లా, లిమిటెడ్ కంపెనీల మొదలగువాని పేరిపై అభివృద్ధి కార్యక్రమాలకు సరళమైన వడ్డీపై దీర్ఘకాలపు ఋణములు సులభ వాయిదాలపై లభించును. వ్రాయండి లేదా గం. 11 నుండి సా. 5 గం. మధ్య సంప్రదించండి.

United Finance Corporation

107, C. P. Tank Road, 1st Floor, Near Jain Udyog Gruha, BOMBAY-400004. Phone: 382848; 362668

విజయవంతమైన 11 వ సంయుక్త పథకం

రోజు 3 ఆటలు: 2.30, 6.00 & 9.00

వెంకటేశ్ ఏ/సి—హైదరాబాద్ | అజంతా సికింద్రాబాద్

అలంకార్ వరంగల్ | నటరాజ్ కరీంనగర్

రాఘవ మహల్ ఖమ్మం

అశోక్ నిజామాబాద్

తోడళ్ళుమున్నారు జాగ్రత్త!

అడ్వాన్సు బుకింగ్:—అన్ని థియేటర్‌లలోనూ రోజూ ఉ. 11 నుండి మ. 1 గంట వరకు. & సా. 4 నుండి 5 గంటల వరకు కలదు.

నేడే చూడండి ! నేడే చూడండి !

నేడు మరియు రేపు 4 ఆటలు : ఉ. 11—00, 2—15, 6—00, 9—00

"శ్రీదేవి" మరియు "సత్యం 70 ఎం.ఎం"లో : ఉ. 11.45, 2.45, 6.45, 9.30



సుభాష్ ఏ/సి—హైదరాబాద్ | మీరా ఏ/సి—కైరతాబాద్ | సత్యం 70 ఎంఎం ఏ/సి—అమీర్‌పేట

శ్రీ దేవి ఏ/సి—చిలకలగూడ | అంజలి సికింద్రాబాద్ | దుర్గాకళా మందిర్ వరంగల్

వినోదా ఖమ్మం | జయలక్ష్మి నిజామాబాద్

అడ్వాన్సు బుకింగ్:—అన్ని థియేటర్‌లలో రోజూ ఉ. 11 నుండి మ. 1 గం. వరకు. సా. 4 నుండి 5 గంటల వరకు కలదు.

huda

హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటి

హైదర్‌గూడ, హైదరాబాదు—500 029.

బహిరంగ ప్రకటన

జోనల్ డెవలెప్మెంట్ ప్లాన్ ప్రారంభం విషయం

1975 ఏ. పి. అర్బన్ ఏరియాస్ (డెవలెప్మెంట్) ఆక్టు యొక్క సెక్షన్ 10 క్రింద (1975 యొక్క ఏ. పి. ఆక్టు 1 సందలి 14వ నిబంధనలో చేర్చి) సంక్రమించిన అధికారాలను పుస్కరించుకొని హైదరాబాద్ అర్బన్ డెవలెప్మెంట్ ప్రజలకు యిందు మూలంగా తెలియచేయునదేమనగా, హైదరాబాద్ డెవలెప్మెంట్ ప్రాంతానికి చెందిన జోన్ XVIII (రామచంద్రాపురం జోన్) యొక్క జోనల్ డెవలెప్మెంట్ ప్లానుయొక్క డ్రాఫ్టును యిందు వద్ద ప్రచురించబడినది. అభ్యంతరములు మరియు సూచనలను పరిశీలించిన తర్వాత అధికారిచే ఖరారుచేయబడి, చివరిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువే జి. ఒ. ఎం. ఎస్. నం. 353 ఎం. ఏ. తేది 30—5—1980 ఆప్ ఆర్. ఎం. ఏ. అండ్ యు. డి. డిపార్టుమెంటు నందు ఖరారు చేయబడింది. యిది ప్రచురింపబడిన తేదీ నుండి అమలునకు వస్తుంది. జోన్ నం XVIII (రామచంద్రాపురం జోన్) యొక్క జోనల్ డెవలెప్మెంట్ ప్లానునందలి దాని నందుగల నిబంధనలు హైదరాబాద్ అర్బన్ డెవలెప్మెంట్ అథారిటీ సాధన బిల్డింగ్స్, హైదరాబాద్‌వారి కార్యాలయమునందలి ప్లానింగ్ డిపార్టుమెంటులో అన్నిపనిరోజులందును ఉ. 9—30 గం. నుండి సా. 4—30 గం. వరకు తనిఖీనకు లభించును.

సాధన బిల్డింగ్స్, హైదర్‌గూడ, హైదరాబాద్.

(సం) జి. వెంకటేశ్వర్లు, సెక్రటరీ, హైదరాబాద్ అర్బన్ డెవలెప్మెంట్ అథారిటి.

DIPR No. 1000/C3/Advt-2/80

హంసలదీవి

పవిత్ర కృష్ణవేణి సాగర సంగమం పుణ్యక్షేత్రమే దివిసీమలోని హంసలదీవి. ఇది అవనిగడ్డకు 25 కి. మీటరుల దూరమున ఉన్నది. ఇచటకు మచిలీపట్నం నుండి, గుడివాడ నుండి అవనిగడ్డ మీదుగా బస్సు ప్రయాణపు సౌకర్యముకలదు. ఇచట అందరి కోర్కెలు తీర్చు శ్రీ వేణుగోపాలస్వామి వారు వేంచేసి ఉన్నారు.

పవిత్రమూర్తులైన అన్న చెల్లెలు తమకు తెలియకచేసిన పాపము నుండి విముక్తి పొందిన స్థలమే ఇది. పూర్వము కృష్ణా తీరమున ఒక గ్రామమందు ఒక పుణ్య దంపతులకు ఒక కూతురు, కుమారుడు కలరు. ఈ పసికందులు తమ పిన్నతనమునందే మాతాపిత్రు వియోగమునకు గురియైరి. తర్వాత వారిపురు వేర్వేరు గ్రామములో పెరిగి పెద్దవాళ్లు అయిరి. వారికి యుక్త వయసు వచ్చినతర్వాత వారిని పెంచినవారు, వారుభయులు అన్నచెల్లి అని తెలియక వారిరువురకు వివాహము జరిపిరి. కొంతకాలమునకు వారిరువురు ఏక గర్భస్థులని తెలిసికొనిరి. ఇట్లు జరిగిన విధివ్రాతకు వారు భగవంతుని ప్రార్థించి పాపనివృత్తి కోరిరి. భగవంతుడు వారిని సాగర సంగమ స్థానములోస్నానము చేసి తనను కొలవ వలసినదిగా ఆదేశము చేసి వారికి హంస రూపములు ఇచ్చెను. వారు దేశములోని అన్ని సాగర సంగమములోను, పుణ్యనదులలోను స్నానములు చేయుచురాగా, పవిత్ర కృష్ణవేణి సంగమమైన ఈ గ్రామములో వారి పాప నివృత్తి కల్గి పుణ్యలోక ప్రాప్తి కల్గినది. అప్పటి నుండి ఈ గ్రామము హంసల దీవిగా వ్యవహరింపబడుచున్నది.

ఇచట వేంచేసియున్నది, అధిష్ఠాన దైవము శ్రీ వేణుగోపాలస్వామివారు. శ్రీ స్వామివారి ఆదేశానుసారముగా ఇచట దేవతలు దేవాలయ నిర్మాణము ఏకరాత్రమున పూర్తి కావలసినదిగా ఆజ్ఞాపించబడిరి. కాని సూర్యోదయ సమయమునకు గాలిగోపురము పూర్తి అవకపోవుటవలన యీ నాటికిని అది అలులనే యున్నది.

ఈ దేవాలయ పునరుద్ధరణ దక్షిణ భారత దేశములో హిందూ ధర్మపునరుద్ధరణ, వైష్ణవమత ప్రచారమునకు కృషి చేసిన చోళ, పాండ్యుల కాలములో జరిగినది. ఇచట నుండి వ్యాపారము తూర్పు తీరస్థ ప్రదేశములకు ముఖ్యముగా దక్షిణాది ప్రాంతములకు జరిగెడిది. వారి ప్రభావముచే తూర్పుతీరము వెంబడి యున్న రేవులు అన్నిటివలెనే ఇదికూడా వెనుకబడినది.

ఇది కృష్ణవేణి సాగర సంగమ స్థానములో యుండుటవలన, కృష్ణా పుష్కర సందర్భముగా సంగమ స్నానముచేసి, తమకు తెలియక చేసిన పాపముల నుండి అనేకులు విముక్తి పొందగలరు. ఇచట స్వామిని కొలిచిన అపుత్రులకు పుత్రప్రాప్తి కల్గునని నానుడికలదు. ఇచట స్వామివారి ఉత్సవములు మాఘ పౌర్ణమికి జరుగును. ఇచటకు వచ్చు అతిథి ప్రజానీకమునకు అన్నదానము జరుగును.

మాటలు, బొమ్మ : **కావూరి సుబ్బారావు**

EDUCATIONAL

మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజి మల్కాజిగిరి—521001 (ఎ.పి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే బి.ఇ. (B.E) డిగ్రీకు సమానముగా రికగ్నయిజ్ కావలిన ఎ.ఎం.ఐ.ఇ. (A.M.I.E.) పరీక్షలకు ప్రత్యేకమైన ఇన్ ఫ్రాక్టికల్ ట్రయినింగ్ తియించుటలో పాటు క్లాసులు (Full-Time) అధ్యాపకులచే సమగ్ర శిక్షణ ఇచ్చు ఫుల్ టైమ్ కాలేజి, కనీస అర్హత ఇంటర్, ఎం.పి.సి., ప్రిస్క్రిప్షన్, అప్లికేషన్ ఫారములకు రు. 5 లు ఎం. ఒ. చేయవలెను. తేది 11—10—80 తరువాత అడ్మిషను ఇవ్వబడదు. డొనేషన్లు లేవు.

ఎన్. టి. జ్ఞాన ప్రకాశం, ఎం.ఇ., ఎం. ఐ. ఇ. ప్రిన్సిపాల్.

డిఫెన్సు రిసర్చి అండ్ డెవలెప్మెంట్ లేబొరేటరీ

పి. ఒ. కంచన్ బాగ్, హైదరాబాద్ 500-258

ఈ క్రింది స్టోరులను నష్టంయిచేయుటకు గాను అనుమతి పొందిన కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు డైరెక్టరుగారిచే కోరబడుచున్నవి. ఈ నష్టంయిలు డైరెక్టర్, డి. ఆర్. డి. ఎల్., పి. ఒ. కంచన్‌బాగ్, హైదరాబాద్ వారి నుండి నియమనిబంధనలలోపాటు పొందిన స్పెసిఫికేషన్ల ప్రకారం వుండాలి. అలాటము 1 నకు తేది 3—11—80 నాడు మరియు అలాటం 2 నకు 10.11.80 నాడు మ. 1 గం. లకు టెండర్లు అంగీకరింపబడి, ఆయా గడువు తేదీలనాడు మ. 2 గం. లకు సంస్థల ప్రతినిధుల సమక్షంలో సదరు టెండర్లు తెరువబడును. (1) టి. నం. డి. ఆర్. డి. ఎల్/61/0024/21/80. ఒక రబ్బర్ మవుల్డింగ్ ప్రెస్. అంచనా ఖరీదు రు. 50,000 స్పెసిఫికేషన్లు: విద్యుత్‌లో వేడి చేయబడు ప్లాటెన్స్‌తో హైడ్రాలిక్ ప్రెస్. ఈ ప్లాటెన్స్, హీటింగ్ ఎలిమెంట్ల కొరకై తగిన విధంగా మ్యూయింగా రోల్డు స్టీలు మిషన్‌తో చేయబడివుండాలి. హీట్ ప్లాటెన్స్ నుండి ప్రెస్ ఫ్రేమ్‌కు హీట్ కండక్టర్ వాటిమధ్యగల స్టీలు గ్రిడ్ ద్వారా లేదా యితర మార్గాంద్వారా వీలైనంతవరకు తగ్గించబడాలి. ప్లాటెన్స్ డ్రాప్టులనుండి కవచం వుండాలి. ప్లాటెన్ యొక్క ప్రెస్సింగ్ సర్ఫేసు సమతలంగా వుండి, ప్లాటెన్‌లు 150 డిగ్రీల సెంటీగ్రేడు వున్నపుడు సమాంతరం నుండి 0.25 ఎం. ఎం/ఎం. లో వల వుండి, సాఫు సోల్డర్ గ్రిడ్ లేదా వాటి మధ్యనగల సీసములో గాని, పూర్తి వత్తిడికి మూసికొనిపోవాలి. ప్లాటెన్స్ రెండింటియొక్క వేడిని టెంపరేచర్ కంట్రోలులచే నిరోధించాలి. ప్లాటెన్స్ మధ్య వద్ద టెంపరేచర్ యొక్క గరిష్ట వ్యత్యాసం ± 0.5 డిగ్రీల సెంటీగ్రేడుకు మించరాదు.

కెపాసిటీ : 60. టి. ప్లాటెన్ సైజు. 450 × 450 ఎం. ఎం. డెలైట్స్ నం. ఒక డెలైట్ గేప్ 300 ఎం. ఎం. ఎలక్ట్రిక్ హీటింగ్ కెపాసిటీ సింగిల్ ఫేస్ ఎలిమెంటు. దానికి అందవలసి గరిష్ట నంబరు వాటేజి. 250 డిగ్రీల సెంటీగ్రేడు టెంపరేచర్—కం— ఇండికేటర్స్. హాట్ ప్లాటెన్స్ యొక్క వేడిని 300 డిగ్రీల సెంటీగ్రేడు లేదా టెంపరేచర్ కంట్రోల్‌చే స్వతంత్రంగా నిరోధించగల్గి, సరియైన విధంగా కవచం ఏర్పాటు చేయబడి, థెర్మో కపుల్ ప్రోబ్స్‌లో ఏర్పాటు చేయవలెను. 2. టి. నం. డి. ఆర్. డి. ఎల్/27/0022/21/80 ఇ. ఎస్ 513 నకు సరిపోవు ఎం. ఎస్. షీట్లు. సైజు 0.5 ఎం. ఎం × 1200 ఎం. ఎం. × 2400 ఎం.ఎం. సరకూలం 6 టన్నులు. అంచనా ఖరీదు రు. 50000. నియమనిబంధనలు అయిటమునకు తేదీ 27—10—80 వరకు మరియు అయిటం 2 నకు తేది 3—11—80 వరకు అన్ని పనిరోజులయందును రు. 2 లను యీలాబోలేటరీ పోస్టర్ ఆర్డరు ద్వారాచెల్లించి (తిరిగి యివ్వబడదు) డైరెక్టర్, డి. ఆర్. డి. ఎల్. హైదరాబాద్ వారి నుండి పొందవచ్చును. ఇతర వివరాలు తేది 24.9.80 లేదా 1—10—80 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 686 (130)80

వరంగల్ జిల్లాలో రు. 42 కోట్ల ఎస్. బి. ఐ. పరపతి పథకం

హైదరాబాదు, సెప్టెంబరు 26: వరంగల్ జిల్లా లీడ్ బాంకుగా స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రు 42.05 కోట్లు పెట్టుబడి పెట్టే కార్యక్రమాన్ని ప్రారంభించింది బాంక్ హైదరాబాదు సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజరు శ్రీ ఎస్ కె నాతన్ ఇవాళ హనుమకొండ జిల్లా పరిషత్ హాలులో దీనికి ప్రారంభోత్సవం చేశారు

1980—82మధ్యకాలంలో ఈమొత్తాన్ని వివిధ రంగాలకు జిల్లాలో ఋణాల క్రింద సమకూరుస్తారు. ఇందులో రు 33.42 కోట్లు చిన్న సన్నకారు రైతులకు అప్పుగా సమకూరుస్తారు. ఇందువల్ల 21,731 మందికి ఉపాధి లభించి వారి వార్షిక ఆదాయం రు 215.31 లక్షలు పెరుగుతుంది.

7699 మందికి పశువులు కొనుక్కోడానికో, కోళ్ల పెంపకానికో, గొర్రెల పెంపకానికో రు 310.74 లక్షలు సమకూరుస్తారు ఇందువల్ల ఏటా వారికి అదనపు ఆదాయం రు 143.96 లక్షలు లభిస్తుంది.

10,939 కుటీర పరిశ్రమలు నెలకొల్పేందుకు రు 100 37 లక్షలు అప్పుగా సమకూరుస్తారు ఇందువల్ల 11,339 మందికి ఉపాధి లభిస్తుంది. రు. 414.75 లక్షల దాకా ఏటా అదనపు ఆదాయం వస్తుంది.

682 చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పడానికి రు. 321.16 వరకు పరపతి సమకూరుస్తారు. ఇందువల్ల 3355 మందికి కొత్తగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వార్షిక ఆదాయం రు. 103.52 లక్షల దాకా పెరుగుతుంది.

ఇతర రంగాలలో 1500 యూనిట్లకు రు. 130.59 లక్షలు ఋణాల క్రింద సమకూరుస్తారు. 2804 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఏటా అదనపు ఆదాయం రు. 116.05 లక్షల దాకా ఉంటుంది.

ఈ కార్యక్రమం క్రింద మంజూరయ్యే మొత్తం ఋణ సౌకర్యం రు. 42.05 కోట్లు లభించడం ద్వారా అన్నింటా కలిసి 46,928 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వార్షిక ఆదాయం రు. 994.09 లక్షలు పెరుగుతుంది.

డి. ఐ. ఆర్. ఋణాలలో 40 శాతం దాకా షెడ్యూలుకులాల., జాతుల వారికి లభిస్తాయి. వ్యవసాయ ఋణాలలో 60 శాతం చిన్న, సన్నకారు రైతులకు ఉద్దేశించబడ్డాయి 20 సూత్రాల కార్యక్రమం అమలు ఈ కార్యక్రమం ప్రధానోద్దేశం.

టెలిఫోన్ వాడకందార్ల ఫిర్యాదులు వినేఏర్పాటు

వరంగలు టెలి కమ్యూనికేషన్ల డివిజనల్ ఇంజినీరు పాచమ్మ మైదానంలోని టెలిఫోను భవనంలో రోజూ మధ్యాహ్నం 3 నుండి 4 వరకు టెలిఫోను వాడకందార్లు చెప్పే ఫిర్యాదులు వింటారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకొని సత్వర ఫలితాలను పొందవలసిందిగా డి.ఇ. శ్రీ రామయ్య విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల ఎన్నికలు

వరంగల్లుజిల్లా ములుగు ప్రభుత్వ జూనియర్ కాలేజి ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు జరిగాయి. లెక్చరర్ శ్రీ బి. సారంగపాణి ప్రిన్సిపాలు అధ్యక్షతన విద్యార్థుల ఎన్నికలు నిర్వహించారు. శ్రీ ఎస్. కుమారస్వామి అధ్యక్షుడుగా శ్రీ కె. వెంకటేశ్వరులు ఉపాధ్యక్షుడుగా, మెహిన్ బిన్ అబూద్ కార్యదర్శిగా, శ్రీ ఎం. సమ్మయ్య సంయుక్త కార్యదర్శిగాను సాంస్కృతిక కార్యదర్శిగా బి. రాజమవులి, ఎస్. సుధాకర్ గేమ్సు కార్యదర్శిగా, కుమారి జె, సుమతి బాలికల ప్రతినిధిగా ఎన్నికయినారు.

టెలిగ్రాం సౌకర్యం

హనుమకొండ, సెప్టెంబర్ 25: ములుగులో గత కొద్ది నెలలుగా టెలిగ్రాం సౌకర్యాలు లోపించాయి. జిల్లా సూపర్ అధికారులు ఈ విషయములో తగిన చర్య తీసుకొని టెలిగ్రాములు చేయుటకు సిగ్నలింగ్ గుమస్తాను నియమించారు. ములుగు వెనుకబడిన ప్రాంతమైనప్పటికి ఆటి సౌకర్యం కలుగచేసినందులకు పలువురు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ములుగు దిన దినాభివృద్ధి చెందు టెలిగ్రాం సౌకర్యం విరివిగా ఉపయోగించుకోగలరని కోరనైనది. ములుగు కూడలి ప్రదేశంలో ఉన్నందున పోస్టు ఫీసును అప్‌గ్రేడుచేసి కలెక్షన్ ఆఫీసుగా చేయుట ఎంతైనా ముదావహంగా ఉండగలదు.

బ్యాంకు సూపరువైజర్ల సమావేశం

వరంగల్లు జిల్లా ములుగు కో ఆపరేటివు వ్యవసాయ అభివృద్ధి బ్యాంకు కార్యాలయంలో జిల్లా బ్యాంకు సూపరువైజర్ల సమావేశం జరిగింది. సంఘ జిల్లా అధ్యక్షుడు శ్రీ బి. రాంచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. ఇటీవల బ్యాంకు కేంద్ర కార్యాలయంనుండి జిల్లా సూపర్‌వైజర్ల మూక ఉమ్మడి బదిలీలో చాలా అవక తవకలు జరిగాయని, ఇట్టి ఆర్బిట్రరీలను నిలిపివేయాలని సభ్యులు ఏక్గా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

రిలే నిరాహార దీక్షలో ఉన్న విద్యార్థుల అరెస్టు

హనుమకొండ, సెప్టెంబరు 26: డిగ్రీకళాశాలలో అదనపు తరగతులను తెరవాలని హనుమకొండ చౌరస్తాలో రిలే నిరాహార దీక్షలు జరుపుచున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్ళారు.

వీరు గత నాలుగు రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు జరుపుచున్న అఖిలభారతీయ విద్యార్థి సంఘం విద్యార్థులు. ఈ సంఘం విద్యార్థులు ఈ అరెస్టులకు నిరసనగా లాల్ బహదూర్ కళాశాల, మరియు ఇతర కళాశాల విద్యార్థులు క్లాసులు బహిష్కరించారు.

డిగ్రీ కళాశాలల శాఖాధిపతుల సభ

ఆంధ్రప్రదేశ్ డిగ్రీ కళాశాలల శాఖాధిపతుల నుండలి వరంగల్లు జిల్లాశాఖ సభ్యులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో సమావేశం జరపారు. 1978 వ సంవత్సరపు రాష్ట్ర ప్రభుత్వ వేతనాలను కళాశాల శాఖాధిపతులకు ఎత్తివేయటంలో, రాష్ట్రమండలి కన్వీనర్ మేజర్ ఎ. ఎల్. నారాయణరావు సభ్యిన నిర్వికారుకృషిని సభ్యులు ప్రశంశించారు. ఈ సందర్భంగా మేజర్ నారాయణరావు ప్రసంగిస్తూ కళాశాల శాఖాధిపతులు యు. జి. సి. వేతనాలుగాక, రాష్ట్ర ప్రభుత్వ వేతనాలను స్వీకరించటంలో గల ఆప్రమత్తాన్ని, లాభాలను వివరించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వ వేతనాలు పొందుతున్న శాఖాధిపతులకు 1978వ సంవత్సరపు సవరింపబడిన వేతనాలను వర్తింపజేసినందుకు ప్రభుత్వాన్ని అభినందించారు. ఇప్పుడు యు. జి. సి. వేతనాలు పొందుతున్న సభ్యులకు కూడా రాష్ట్రప్రభుత్వ వేతనాలను పొందే అవకాశాన్ని కలుగచేసే విషయంలకి మండలి సమర్పించిన వినతి పత్రాన్ని ప్రభుత్వం త్వరలో పరిశీలించి అనుకూల నిర్ణయాన్ని తీసికుంటుందని తాను విశ్వసిస్తున్నట్లుచెప్పారు.

సమావేశారంభంలో శ్రీ ఎం. రామచంద్రరావు సభ్యులను ఆహ్వానిస్తూ, సభ్యులందరూ రాష్ట్ర మండలి కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటేనే తప్ప, తమ సమస్యలనుపరిష్కరించుకోజాలమని సభ్యులకు ఉద్బోధించారు. ఇప్పటివరకు యు. జి. సి. వేతనాలు పొందుతున్న వారు కూడా, ఆ వేతనాలు పొందేనాటికి మార్గాంతరం లేక ఆనవిచేశారే గాని, సంతోషంగా చేయులేదని, ఇప్పుడు ప్రభుత్వం ఆప్రయామ్నాయ అవకాశాన్ని కలుగజేసింది. గనుక, అందరికీ మరొకసారి రాష్ట్ర ప్రభుత్వ వేతనాన్నిఅవకాశాన్ని కలుగజేయాలని సభ్యులు ఏకగ్రీవంగా అభిప్రాయ పడ్డారు. వచ్చేనెలలో జరుగనున్న రాష్ట్ర మండలివార్షిక సర్వసభ్య సమావేశాన్ని వరంగల్లులో జరపటం ఎంతైనా సమంజసం వుంటుందనే అభిప్రాయాన్ని సభ్యులు వ్యక్తం చేశారు.

శ్రీ రమునాథరావు వందన సమర్పణ చేశారు ఇదివుండు నుండలి కార్యకలాపాలను సమన్వయపరచటానికి ఈ క్రింది సభ్యులతో ఒక ప్రాంతీయ సమన్వయ ఏర్పాటు చేశారు. వారు సర్వశ్రీ విశ్వనాథం, ఇంద్రపవన్‌రెడ్డి, శ్రీ రోకిశేందర్‌రావు,సుదర్శన్‌రెడ్డి, శ్రీ ఎం.రామచంద్రరావు ఈ సంఘానికి కన్వీనర్ గా వ్యవహరిస్తారు.

నిజామాబాద్ చెరకు రైతుల బాధలు

భార్గవ కమిటీ ఫార్ములా ప్రకారం ఫ్రీ సేల్ అమ్మకంలో వచ్చిన లాభాల్లో నగం ఫ్యాక్టరీ వాటాగా, మిగిలిన నగం చెరుకు ఉత్పత్తి దారులకు సంచవలసి ఉన్నా, గత సంవత్సరం టన్నుకు సుమారు 40 రూపాయలు వాటాధనం రావలసి ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం బుద్ధి పూర్వకంగా ఇవ్వ నిరాకరిస్తున్నట్లు నిజామాబాద్ సహకార చక్కెర కర్మాగారానికి చెందినచెరుకు రైతులు ఆరోపించారు.

రైతులు తాము పండించే పంటలకు గిట్టుబాటు ధరల్లేక, అధిక ధరలకు ఎరువులు కొని పంటలు పండించలేక, ధరల పెరుగుదలను తట్టుకోలేక క్రుంగిపోతుంటే, రైతును ఆదుకోవాల్సిందిపోయి ఇటువంటి చర్యల ద్వారా మరీ క్రుంగి పోయేటట్లు ప్రభుత్వం చేస్తున్నదని చెరుకు ఉత్పత్తి దారులు ఇటీవల ఇక్కడ సమావేశమై ఏకగ్రీవంగా చేసిన తీర్మానంలో ఆరోపించారు.

ప్రతి సంవత్సరం ఏదో ఒక కుంటిసాకు చూపి రవాణా చార్జీల లాంటి వాటిని ఇవ్వకుండా మొండి చేయి చూపిస్తున్నారని వారు పేర్కొన్నారు.

చెరకుటన్ను ఒక్కంటికి 250 రూపాయలు చెల్లించాలని భార్గవ కమిటీ సిఫారసు ప్రకారం బోనసు ఇవ్వాలనీ, చెరకు ఉత్పత్తి దారులకు కంట్రోలు ధరపై నెలకు ఐదు కిలోల చక్కెర ఇవ్వాలని, చెరకు అభివృద్ధి మండలి ద్వారా రాయితీల విషయం రైతులకు తెలియజేయవలాని సమావేశం విజ్ఞప్తి చేసింది.

నష్టాలలో రైతులకు తక్కావీ రుణాలను ఇప్పించాలని, రవాణా చార్జీలను ఇవ్వాలని ఫ్యాక్టరీలో 11 లక్షల కుంభకోణాన్ని బహిర్గతం చేయాలని సమావేశం డిమాండు చేసింది.

ఈనెల 28వ తేదీన జరిగే చెరకు ఉత్పత్తిదారుల ప్రతినిధుల సమావేశంలో ఉత్పత్తిదారులు పాల్గొని తమ న్యాయమైన కోర్కెల సాధనకు ముందుకు రావాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. (హి.న.)

నెహ్రూ యువక కేంద్రం సబ్సిడీలకు హితవు

రాజకీయాలకు దూరంగా ఉండి దేశభక్తి అలవర్చుకొని, దేశ సౌభాగ్యం కోసం పాటు పడాలని ఆగ్రో ఇండస్ట్రీస్ మాజీ చైర్మన్, మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. నారాయణ రెడ్డి యువకులకు హితవు చెప్పారు.

ఇక్కడ నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన జాతి—సమైక్యత యువకుల పాత్ర అన్న జిల్లా స్థాయి ముగింపు ఉత్సవంలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు

ఈ సదస్సు రెండు రోజుల పాటు 16, 17తేదీలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వక్రీడా, యువజన శాఖ డైరెక్టర్ ఆర్థిక సహాయంతో జరిగింది. వివిధ కళాశాలలకు, మహిళా మండలులకు యువజన సంఘాలకు చెందిన 130 మంది యువజనులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

జాతి సమైక్యతకు భంగం కలిగించే సంస్థ విద్రోహ శక్తులను ప్రోత్సహించరాదని, తరిమి వేయాలని ఆయన కోరారు.

మాజీ శాసన మండలి సభ్యుడు శ్రీపి.వి రాఘవాచారి సదస్సును ప్రారంభించారు.

పట్టణ ప్రముఖ అడ్వకేట్లు శ్రీ వి.వి రాజు, శ్రీ గనేష్, శ్రీమిర్జావహీద్ అహమ్మద్ బేగ్, శ్రీ రాజారావు, గిరిరాజ కళాశాలకు చెందిన అధ్యాపకులు శ్రీ యం. వి. సుబ్బారావు, శ్రీబాలయ్య, ఆకాశవాణి విలేఖరి శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు ప్రభృతులు సదస్సులో పాల్గొన్నారు.

హరిజనులపై భూస్వామి దాష్టీకం

అంటరానితనాన్ని రూపుమాపాలని మన నాయకులు శతవిధాలా ప్రయత్నాలు చేస్తుంటే నిజామాబాద్ జిల్లా భూస్వామి వెనుకబడిన కులాల వారిని బానిస విధానాలకు గురి చేసిన సంఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది.

భీమగల్ తాలూకా భాట్టపురంలో ఒక భూస్వామి బట్టల పెద్దగంగారాంను అక్రమ, నిర్బంధంలో వుంచినట్లు, ఇంజనీరింగ్ చదువుతున్న ఆయన అల్లుడు శ్రీ ఏ. ఆర్. గంగాధర్ ఫిర్యాదు చేశాడు. తన మామను నిర్బంధించటానికి కారణాలు తెల్పమని అడిగినప్పుడు తనను అవహేళన చేసినట్లు, కాలిచేస్తానని బెదిరించినట్లు ఆ విద్యార్థి తెలిపాడు. తనను గ్రామస్థుల సమక్షంలో చెట్టుకు బంధించి తీవ్రంగా కొట్టినట్లు శ్రీ గంగాధర్ చెప్పాడు.

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలు: మంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక ప్రతినిధి")

హైదరాబాదు, సెప్టెంబరు 26:

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలలో పార్టీ గుర్తులు, గిరిజనులకు సంబంధించిన రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పువచ్చిన వెంటనే అన్ని పంచాయతీ సంస్థలకు ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి శ్రీ ఎం. భాగారెడ్డి హామీఇచ్చారు.

శాసనసభలో శుక్రవారంగ్రామపంచాయతీల రిజర్వేషన్ చట్టం బిల్లుపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన ఈవిధంగా చెప్పారు. రిజర్వేషన్ల వివాదంపై కోర్టు నిర్ణయం త్వరగా వచ్చేటట్లు చూస్తామని, ఆయన చెప్పారు.

కోర్టువివాదం వల్లే తాము ఎన్నికలు జరపలేకపోయామని పంచాయతీ ఎన్నికలలో తమపార్టీ ఓడిపోతుందనే భయంలేదని ఆయన వివరించారు. బిల్లుపై అంతకు ముందు చర్చను మార్క్సిస్టుపార్టీ శాసన సభాపక్షం నాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య ప్రారంభిస్తూ పంచాయతీరాజ్ సంస్థలకు చాలా కాలంగా ఎన్నికలు జరపకుండా ప్రజాస్వామ్య సూత్రాలను పాలకులు తుంగలో తొక్కుతున్నారని, ఆర్డినెన్స్‌ల ద్వారా పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. పంచాయతీ ఎన్నికలు వాయిదా వేయడాన్ని శ్రీ వడ్డే శోభనాద్రీశ్వరరావు (లోకదళ్) దుయ్యబట్టారు. వచ్చే జూన్‌లోగా పంచాయతీలకు ఎన్నికలు జరపాలని శ్రీ వెంకయ్య నాయుడు (వా. జ. పా.) కోరారు.

ఈ బిల్లును సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ బిల్లువల్ల పంచాయతీ ఎన్నికలు నిర్వహించే సమయంలో వోటర్ల జాబితా మార్పుదానికి జనవరి మొదటి తేదీతోపాటు జూలై మొదటి తేదీని కూడా పరిగణనలోకి తీసుకొని, ఆతేదీలనాటికి 18 ఏళ్లనిండిన వారికి వోటింగ్ హక్కు ఇస్తారు.

హక్కుల తీర్మానం

(1వ పేజీ తరువాయి)

ప్రతిపక్ష సభ్యులు వారిని లోపలకురాకుండా నిరోధించారని, ప్రాంగణంలో ప్రవేశానికి గల అన్ని ద్వారాలు తెరివుంటే ఈ పరిస్థితి ఏర్పడే వుండేదికాదని శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి అన్నిద్వారాలు మూయించి పరోక్షంగా ప్రతిపక్షాలకు తోడ్పడ్డారని శ్రీ శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. దానితో ప్రతిపక్షాలు పూహించలేని కోరిక నెరవేరిందని ఆయన అన్నారు.

నిరాదాలతో సభా కార్యక్రమాన్ని భగ్నం చేసి, పార్లమెంటరీ వ్యవస్థపై విశ్వాసం లేకుండా చేసేందుకు యత్నించినందున, ప్రతిపక్ష సభ్యులపై తెచ్చిన హక్కుల తీర్మానాన్ని హక్కుల సంఘానికి నివేదించాలని శ్రీ శ్రీనివాసులు రెడ్డి కోరారు.

ఆనంతరం కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ ఎం. శ్రీనివాసరావు ప్రసంగిస్తుండగా ప్రతిపక్ష సభ్యుల ఆగ్రహావేశాలు ప్రదర్శించారు. ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన ధర్మ సందేహాలను ఉప సభాపతి (లోనేవేస్తూ, తాము ఏ నిబంధనలూ ఉల్లంఘించ లేదని పేర్కొన్నారు.

శ్రీ శ్రీనివాసరావు ప్రసంగిస్తుండగా, ప్రతిపక్ష సభ్యులు చేసిన వ్యాఖ్యలను ఉప సభాపతి సభా రికార్డులనుంచి తొలగిస్తూ ఆదేశించారు.

గందరగోళం అనంతరం తిరిగి సభ సమావేశమైనప్పుడు జనతా పార్టీ నాయకుడు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఆరువేలు నిద్రపోయిన పాలక పక్షం సభ ప్రాముఖ్యతను ఇప్పుడు తురిగించిందని అన్నారు. 24వ తేదీన ప్రతిపక్షాల వారు అరెస్టుకు సిద్ధమై, జైలుకు వెళ్లడానికి సిద్ధమై పికెటింగ్ జరిపారని ఆయన అన్నారు. ప్రతిపక్షాల పిలుపును ప్రజలు ఆమోదించారని, బంద్ జయప్రదం చేశారని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడానికే పికెటింగ్ చేసినట్లు శ్రీ జైపాల్ రెడ్డి వివరించారు.

సి. జె. పి. నాయకుడు శ్రీ ఎం.వెంకయ్య నాయుడు మాట్లాడుతూ, హక్కులు నిర్మాణం సక్రమంగా లేదని, అనుమతి లభ్యతదనికాదా సక్రమంగాలేదని విమర్శించారు.

కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకే పికెటింగ్ జరుపవలసి వచ్చిందని అన్నారు.

లోకదళ్ సభ్యుడు శ్రీ పి. జనార్దన రెడ్డి మాట్లాడుతూ, సభలో వ్యక్తపరచిన అభిప్రాయాలు, గందరగోళం సభా హక్కుల కిందకు రావని వాదించారు.

కరువు పరిస్థితి గురించి సభలో మాట్లాడకుండా చేసేందుకు గందరగోళం పికెటింగ్ చేశారని కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ టి. ఎల్. ఎన్. చౌదరి ప్రతిపక్షాలను విమర్శించారు.

గందరగోళం చేయడం మంచి సంప్రదాయం కాదని, కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

శ్రీ పి. సుందరయ్య (సూర్యాపేట) మాట్లాడుతూ సభా వ్యవహారాల సంప్రదింపుల సమావేశంలో ముఖ్యమంత్రి (పరి రెండు వెంకాకపరి శాసనసభ సమావేశాన్ని జరిపే విషయంపై నాగ్రహం వ్యక్తపరచినట్లు, అర్డినెన్సు పొడ్యమైనంత ఎరకు వుండవని చెప్పినట్లు పేర్కొన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా ఆరు నెలల నుంచి అర్డినెన్సులో పరిపాలన జరుగుతోందని ఆయన విమర్శించారు. గత జూన్ 23వ ఒక గంటసేపు సమావేశమై వెంటనే సమావేశాలను రద్దు చేయడం ప్రజాస్వామ్యమా అని ఆయన ప్రశ్నించారు (పరి వర్షాలు వారిని 120మందిని (జైలు పెట్టుకొంటే వారందరినీ అధికార పక్షంలో కలుపుకోడానికి ఎవరు అధికారం ఇచ్చారు అని అయన అడిగారు.

శ్రీశైలం ప్రాజెక్టు: భూగర్భ విద్యుత్ కేంద్రం నిర్మించే ఆలోచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26:

శ్రీశైలంప్రాజెక్టు ఎడమ వైపున ఒక్కొక్కటి 110 మెగావాట్ల శక్తిగల రెండు భూగర్భ విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని సంకల్పించినట్లు పంచాయతీ రాజ్ శాఖామంత్రి శ్రీ ఎం. భాగారెడ్డి వెల్లడించారు.

శాసన మండలిలో శుక్రవారంనాడు శ్రీయుతులు వి. రామారావు, డి. సూర్యప్రకాశరెడ్డి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి తరపున శ్రీ భాగారెడ్డి సమాధానం చెబుతూ, ఈ పనిని (శ్రీశైలం రిజర్వాయర్, ఏర్పాటు అయ్యేలోగా 1981 జూన్ నాటికి పూర్తి చేయవలసి ఉన్నందున ప్రభుత్వం రు. 350 లక్షలు మంజూరు చేసిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఎడమభాగాన రెండవ నిర్మాణం కొరకు అవసరమైన కట్టడాల నిమిత్తం మరియు చర్యగా మంజూరుచేసిన పైకంతో నిర్మాణం చురుకుగా సాగుతోందన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు రు. 80 కోట్లు ఇవ్వడానికి 1977 జూన్ 2వ తేదీన అంగీకారం కుదిరిందనీ, ఇప్పటివరకు రు. 37 కోట్లు విడుదల చేయబడ్డాయనీ, మిగతా మొత్తం విడుదల చేయవలసిందిగా దరఖాస్తు పెట్టామని మంత్రి అనుబంధ ప్రశ్నలకు జవాబుగా చెప్పారు.

ప్రధాన ప్రశ్నకు జవాబుగా 1979 లో రూపొందించిన కార్యక్రమం ప్రకారం మొదటి యూనిట్ 1981 జూన్‌లో పని ప్రారంభించవలసి ఉన్నదనీ, మిగతా యూనిట్లు ప్రతి ఆరు నెలలకు ఒకటి చొప్పున పని ప్రారంభించవలసి ఉన్నదని చెప్పారు.

గోదావరి నదీ జలాల వివాదంపై ట్రిబ్యునల్ తీర్పును గూర్చి శ్రీయుతులు కె. ఎల్. మహేంద్ర, టి. వెంకటస్వామి, వి. రామారావు అడిగిన మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి పక్షాన మంత్రి శ్రీ భాగారెడ్డి జవాబిస్తూ, ట్రిబ్యునల్ 1979 నవంబర్‌లో అందజేసిన నివేదిక, 1980 జూలైలో అందజేసిన తదుపరి నివేదికలు ముద్రణకై ప్రభుత్వముద్రణాలయానికి పంపామనిచెప్పారు.

గోదావరిపై పోలవరం బారేజి నిర్మించి, 80 శతకోటి ఘనపుటడుగుల నీటిని గోదావరినుండి కృష్ణకు మళ్ళించే ఏర్పాటు చేయబడిందని మంత్రి చెప్పారు.

నభ్యుల సూచనమేరకు రాయలసీమ, తదితర ప్రాంతాలలో ఎంతనీరు అవసరమో సర్వే చేయించగలమని మంత్రి హామీఇచ్చారు.

ట్రిబ్యునల్ తీర్పు ప్రతులు వచ్చిన పిదప, దీనిపై చర్చకు అనుమతించగలమని అధ్యక్ష స్థానంలో గల శ్రీ కె. కేశవరావు చెప్పారు.

నదీజలాలను వృధా చేయకుండా వీరైనంత హెచ్చు జలాలను ఉపయోగించుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని శ్రీ బాగారెడ్డి పేర్కొన్నారు.

శ్రీశైలం కుడి కాలువకు కేంద్ర జల విద్యుత్ మండలి ఆమోదం రాకపోయినా దానిపై ప్రభుత్వం కొన్ని కోట్లు ఖర్చు పెట్టిందని, ఆమోదంవచ్చినా, రాకపోయినా ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన చెప్పారు.

ట్రిబ్యునల్‌కు ఎంత ఖర్చు అయిందో ఇంకా లెక్కగట్టలేదనీ, అంతా మొత్తం ఖర్చును అయిదు రాష్ట్రాలకు సమానంగా పంచుతామని కేంద్ర ప్రభుత్వం వారు చెప్పారని మంత్రి అన్నారు.

గోదావరి ట్రిబ్యునల్ తుది తీర్పు ఫలితంగా మన రాష్ట్రం, ప్రస్తుతం అమలులో ఉన్న ప్రాజెక్టులు తలపెట్టిన ప్రాజెక్టు లన్నిటికి సుమారు 1495 శత కోటి ఘనపు టడుగుల నీటిని వినియోగించుకోవచ్చునన్నారు.

శ్రీ డి. శివరామరాజు అడిగిన మరో ప్రశ్నకు ముఖ్యమంత్రి పక్షాన శ్రీ బాగారెడ్డి జవాబిస్తూ, నల్లిక్ బావుల నుండి హరిజనులు నుంచి నీటిని నాడుకోకుండా నిరోధించిన పిర్యాదులు 1978లో 72, 1979 లో 99 అందాయని చెప్పారు.

బాణామతా? మతిచాంచల్యమా?

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26:

"దోమ" గ్రామంలో బాణామతి జరుగుతున్న విషయాన్ని భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ శుక్రవారంనాడు శాసనమండలిలో ప్రస్తావిస్తూ ఈ విషయంపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోందని ప్రశ్నించారు.

ప్రశ్నోత్తరాల అనంతరం పై విషయాన్ని శ్రీ యజ్ఞనారాయణ ప్రస్తావిస్తూ, దోమ గ్రామంలో కొజ్జా బాలయ్య అనే వ్యక్తి కాళ్ళు మెలికలు తిప్పుతున్నట్లు, ఒక మహిళకు అన్నం పురుగులుగా కనిపిస్తున్నట్లు తెలుస్తోందని, అయితే ఇక్కడి డాక్టర్లు అది మతి చంచలనం అంటున్నారని, మతి చంచలనం వీరికి వచ్చిందేమో తెలియదని అన్నారు.

ఈ విషయమై వైద్య, ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ మదన్‌మోహన్ చర్య తీసుకొంటారా లేక ప్రజల భయాన్ని పోగొట్టేందుకు హోం శాఖామంత్రి శ్రీ పాషం చర్య తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు.

బాణామతికి, మేజిక్‌లకు ప్రత్యేకంగా మంత్రి లేరని అధ్యక్ష స్థానంలో ఉన్న శ్రీ కె. కేశవరావు చమత్కరిస్తూ, సభ్యుని అభిప్రాయాలను ప్రభుత్వానికి తెలుపవలసిందిగా హరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ కోనేరు రంగారావును ఆదేశించారు.

విప్రనారాయణీయం తెచ్చిన అప్రతిష్ఠ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ సెప్టెంబరు 26:

విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యార్థులకు ఏమేరకు శృంగారం బోధించాలనేది వివాదాంశమే. ఈ విద్యాసంవత్సరంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం బి.ఏ. 2వ సంవత్సరం విద్యార్థులకు తెలుగులో 'విప్రనారాయణీయం' పాటకాన్ని పాఠ్యాంశంగా పెట్టారు. ఈ పుస్తకంలో లక్ష్మీల అసభ్య సదజాలం ఎక్కువ మోతాదులో ఉన్నదని విమర్శలు పుంఖానుపుంఖంగా వచ్చాయి.

అధికారుల యిష్టాయిష్టాలప్రకారం పుస్తకాలను ఎన్నుకోవడం మనదేశంలో అవవాయితీగావస్తున్న సంప్రదాయమే. 'రికమెండేషన్'ల వల్ల మంచి పుస్తకాలు కాకుండా పోతున్నాయని, నిరకమైన పుస్తకాలు ప్రచార యోగ్యమో దేన్ని విద్యార్థులు చదవాలో అనే మార్గదర్శక సూత్రాలను ఖచ్చితంగా పాటించటం లేదని అందరికీ తెలిసిన విషయమే. విప్రనారాయణీయంలో కులాల ప్రసక్తి, వేశ్యల పరిహాసాలు నిండుగా ఉన్నాయి.

పత్రికలలో వెలువడిన విమర్శలు విశ్వవిద్యాలయం అధ్యాపకులు దూసిపట్టు లేదు. బహుశా వారికి తెలుగు పేపర్లు చూపే అలవాటులేదేమో, చూసి ఉంటే ఈ పుస్తకాన్ని పాఠ్యగ్రంథంగా నిర్ణయించిన సంఘం వారు గాని విశ్వవిద్యాలయాధికారులు గాని ఏదో తీరున జవాబు చెప్పవలసిన బాధ్యత వుందికదా! వీరే కాకుండా ఇతర విశ్వవిద్యాలయాలలో పనిచేసే తెలుగు ప్రొఫెసర్లు రీడర్లు కిమ్మనకుండా వుండడం ఆశ్చర్యంగానే వుంది. ఆపైగా ఏ పత్రికా విలేకరైనా వెళ్లి ఈవిషయాన్ని వ్యాఖ్యానించమని అడగ్గా ఇటువంటి పుస్తకం పాఠ్య గ్రంథంగా పెట్టడం మంచిదికాదని మనసులో అనుకొని పైకి చెప్పడానికి సంకోచించి చివరికి పేరు బయట పెట్టకుండా వీక్కావల్సింది రాసుకోవచ్చు అంటున్నారు. తమ నమ్మిన విషయాన్ని నిస్పృహయంగా చాటిచెప్పితే విశ్వవిద్యాలయంవల్ల లాభాలు తగ్గిపోవచ్చు కాబోలు!

పాఠ్యగ్రంథ నిర్ణాయక సంఘం సభ్యులు విశ్వవిద్యాలయాలు పెట్టిన పేటి నుంచి ఏదోవిధంగా బయట పడుతూనే వున్నారు. బోర్డు ఆఫ్ స్టడీస్‌లో తీర్మానమైన సిలబస్ విశ్వవిద్యాలయాధికారులు ప్రకటించడానికి ముందుగానే ప్రొఫెసర్ల దగ్గరనుంచి పాఠ్యాంశాలు తెచ్చుకొని వ్యాపారంచేసే పద్ధతిపర్పు లేకపోలేదు. వ్యక్తిగతంగా ఏదో ఒక మిస్ మీద ఆర్డినెంగా పనాయ పడ్డానికి పుస్తకాల బాగోగులుచూడకుండానే ఒకవ్యక్తి రచించిన పుస్తకాన్ని పెక్స్ట్‌బుక్కుగా పెట్టి ఉభయ తారకంగా ఉండేటట్లు గుప్పుమన్నుగా పెద్దలు వ్యవహరించినట్లు అక్కడిక్కడ విన్నాం.

ఇకపోతే బోర్డు ఆఫ్ స్టడీస్ సభ్యులకు ఎంతముందుగా పుస్తకాలు పంపినా వారు వాటిని తెరుకుండానే సమావేశంలో గుసగుసలాడుకొని ఎవరి క్కావల్సిన పుస్తకాలు వారు పెక్స్ట్ బుక్కుగా ఎక్కువమంది కొనుక్కునే పాఠ్యాంశంగా పెట్టించుకోవడం ఒక ఆనవాయితీగా వస్తూనే వుందని కూడా తెలిసిన పెద్దలు అంటున్నారు. ఈ కారణాల్లో ఏదైనా కానివ్వండి కాస్త పోనివ్వు వేంకటేశ్వర విశ్వవిద్యాలయం బోర్డు ఆఫ్ స్టడీస్ మాత్రం విప్రనారాయణీయం' పాఠ్యాంశంగా ప్రకటించి అవమాన పాలయింది.

శాసనమండలి సభ్యులు కళాప్రపూర్ణ డా. బోయి భీమన్న ఇట్లా అన్నారు. రోజూ స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలకు సినిమా శృంగారం, బజారు పుస్తకాలు కొంతవరకుకారణం. అటువంటప్పుడు క్లాసు పుస్తకాల్లోగూడా శృంగారం చేర్పాలా? ఒక పుస్తకం 'మాకొద్దు మొర్రో' అని విద్యార్థులు తల్లిదండ్రులు పత్రికల ద్వారా కొరపెట్టుకుంటుంటే వినిపించుకోనే నాథుడే కరువైనాడు. పాఠ్య నిర్ణాయక సంఘం సభ్యులకు సమాధానం ఇవ్వక్కర్లేని బాధ్యత వుంది. ఆపుస్తకాన్నే ఎందుకు నిర్ణయించారు? ఒక పుస్తకాన్ని ఎన్నుకోవటానికి నిర్దేశించిన మార్గదర్శక సూత్రాలేమిటి? నీతిని ఏవిధంగా విద్యార్థులకు బోధించదలచుకొన్నారు? ఈ ప్రశ్నలకు సమాధానం ప్రజలు ఆశిస్తున్నారు. అసభ్యత, అశ్లీలత ఉండకూడదు—ముఖ్యంగా యువతీ యువకులు కలిసి చదువుకుంటున్నప్పుడు విప్రనారాయణీయం, పాటంలో నీతి నిమిటి, భక్తినాటకమే అయితే. ఇతర పాటకాలున్నాయి కదా! శృంగారం ఎక్కడైనా దొరుకుతుంది. సాహిత్యపరంగా చెప్పినప్పుడే విలువ వుంటుంది. క్లాసు పుస్తకాల్లో బజారు పుస్తకాల్లో శృంగారం చెప్పడానికి తేడా వుంది.

అందుకనే విద్య ఎంతోమందిని అక్షరాస్యుల్ని చేసింది కాని, ఏది చదవాలో, ఏది చదవకూడదో అన్న విచక్షణను నేర్పలేక పోయిందని హెచ్. ఎం. టివిలియన్ అన్నారు.

రైతులకు ప్రత్యేక బాంకు; తక్కువ వడ్డీతో ఋణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26:

రైతులకు తక్కువ వడ్డీలో ఒకేచోట పరపతి సౌకర్యం కల్పించే ఉద్దేశ్యంతో వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి జాతీయ బాంక్‌ను నెలకొల్పాలని రిజర్వు బ్యాంకు యోచిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఏడ్లపాటి వెంకటరావు వెల్లడించారు.

రైతులు ప్రస్తుతం వివిధ వికేంద్రీకరణ మండి అప్పులు పొందుతున్నారని, గడువు తీరిన పరపతి సౌకర్యం కలుగ జేయాలని రిజర్వు బ్యాంకు భావిస్తోందని శ్రీ వెంకటరావు శుక్రవారం శాసన మండలిలో తెలియజేశారు.

ధరల పెరుగుదల, వ్యవసాయదారుల సమస్యలపై శాసన మండలిలో జరిగిన చర్చకు వ్యవసాయ శాఖామంత్రి సమాధానం చెబుతూ, గ్రామీణ విద్యుదీకరణ సంస్థ నుండి 1 కోటి 78 లక్షల రూపాయిలు రాష్ట్ర విద్యుత్మండలి తీసుకుని, 80 వేల పంపుసెట్లను కొనుగోలు చేసి, రైతులకు ఇచ్చి ఆ డబ్బును 25 వాయిదాలలో తీర్చే సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.

పంటల బీమా పథకం విషయంలో రైతుల మీద ప్రీమియం ఎక్కువగా పడకుండా చూడవలసిందిగా కేంద్రాన్ని కోరామనీ, ప్రీమియం మొత్తంలో కొంత మొత్తాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు భరించే విధంగా చూడవలసిందిగా కోరామని, ఈ విషయం తీవ్రంగా ఆలోచింపబడుతోందని శ్రీ వెంకటరావు చెప్పారు.

రైతుల శ్రేయస్సుకు ప్రభుత్వం చేసిన అనేక చర్యలను మంత్రి సవివరంగా తెలుపుతూ, వారికి ఇంకా చెయ్యవలసింది చాలా ఉందన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవడంలేదని సభ్యులు చేసిన ఆరోపణ నిజంకాదనీ, ఇటీవల రు. 4 కోట్ల మేరకు తక్కావీ రుణాలు మాఫీచేయడం జరిగిందనీ, అయితే రైతాంగానికి ఇంకా ఉదారంగా రాయితీలు ఇవ్వవలసిన అవసరం ఉన్నదని వ్యవసాయ శాఖా మంత్రి అభిప్రాయపడ్డారు.

చరిత్రలో మున్నెన్నడూ లేనివిధంగా ఈ యేడాది రాష్ట్ర సహకార బాంక్ రు. 77 కోట్లు రుణాలుగా ఇచ్చిందనీ, సహకార రంగంలోని అపెక్స్‌బాంక్‌లుకూడా కని విని ఎరుగని రీతిలో 40 రోజుల్లో రు. 40 కోట్లు పంపిణీ చేయాలని మంత్రి తెలిపారు.

రైతుకు గిట్టుబాటు ధర కావాలని గత నాలుగేళ్ళుగా కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం జరుగుతోందనీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ణాయక సంఘంలో పంటపై ఆయ్యే ఖర్చును పరిగణనలోకితీసుకొని న్యాయమైన ధరను నిర్ణయించాలని నొక్కివక్కాణించామని మంత్రి చెప్పారు.

వెరకు ఉత్పత్తిదారులపై వేసిన కేసు లను ఉపసంహరించుకొంటున్నామని మంత్రి చెబుతూ, సహకార పంచదార కర్మాగారాలను పటిష్టం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నదని శ్రీ వెంకటరావు చెప్పారు.

పంచార న్యాయస్థానం:

పౌర సరఫరాల చట్టం క్రింద రాష్ట్రంలో పంచార న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయనున్నట్లు పౌర సరఫరా శాఖామంత్రి శ్రీ పి. గంగారెడ్డి చర్చకు సమాధానమిస్తూ తెలియజేశారు.

విత్యావసర వస్తువుల పంపిణీని గమనించేందుకు జిల్లా స్థాయిలో సలహాసంఘాలను నామినేట్ చేస్తున్నామన్నారు.

ధరల పెరుగుదల ఈ రాష్ట్రం, దేశానికే పరిమితంగాదనీ, ఇది అంతర్జాతీయంగా ఉన్నదే నని శ్రీ గంగారెడ్డి అంటూ ధరల పెరుగుదలను అరికట్టేందుకు ప్రభుత్వం తాయత్తులా కృషి చేస్తోందన్నారు.

జనతా ప్రభుత్వ హయాంలో ధరలు తగ్గాయని కొందరు సభ్యులు చేసిన వాదాన్ని ప్రస్తావిస్తూ, అంతకుముందు కేంద్రంలో తమ ప్రభుత్వం చేసిన పనులు ఫలితంగాజనతా ప్రభుత్వంలో ధరలు తగ్గాయని శ్రీ గంగారెడ్డి పేర్కొన్నారు.

చౌకధర దుకాణాలు సరిగా పనిచేయడం లేదనీ, అయితే అవి సరిగా పనిచేసేందుకు కృషి చేస్తాయని మంత్రి హామీఇచ్చారు.

ఒకే స్త్రీని రోజువిడిచి రోజు కాటేస్తున్న పాము

వేములవాడ, సెప్టెంబరు 26:

కరీంనగరు జిల్లా సిరిసిల్ల తాలూకా వల్లంపట్ల గ్రామంలో ఎల్లమ్మ అనే స్త్రీని రోజు విడిచి రోజు ఒకపాము కరచిపోతున్నది.

పాము కరవగానే ఆమెకు నురుగులురావడం, మంత్రాలు వేయడం, తిరిగి బ్రతకడం జరుగుతున్నది. ఇంతవరకు ఆపాము ఎనిమిదిసార్లు ఆస్త్రీని కాటువేసింది.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : లవ్ ఇన్ సింగపూర్—కమల్, శోభన, శామ్, చిత్రాణి. కిలాడిక్రిష్ణుడు—రాజేశ్వర్. పున్నమినాగు— శారద. రవుడి రాముడు కొంపెల్లకృష్ణుడు—నర్తకి.నిప్పులాంటి నిజం—జగన్. సుజాత—నోబుల్. పాడరిల్లు—విజయలక్ష్మి. సిల్లజమీందార్—సుభాష్, మీరా, సత్యం, శ్రీదేవి, అంజలి. కాళి—సంధ్య. అశోక్‌రాతయ్య—పేమలీలలు—సంగంలలంకార్ గూటిలోని రామచిలుక—మినిపాలెస్, సారద్రాజు సీతారాములు—సుదర్శన్ 70. బెబ్బులి—సుదర్శన్ 35. కోడలొస్తున్నారుజాగ్రత్త—వెంకటేశ్ ఆజంలా. టెబుగాడు — శాంతి. పసుపు పారాణి—బసంత్. చుట్టాలున్నారు జాగ్రత్త—రాజ్. సూపర్‌మాన్—సాగర్.

హిందీ : మెహరోపే మెహరా— రాయల్, అల్కా, జీయా, ఆనంద్. రెడ్‌రోజ—విప్లవాంతి, స్కైలైన్, అంబ, సుధా,నటరాజ. రోటీసీ బేవఫాయీ—రామకృష్ణ 70, ఆషా, నుంజ.ఉస్సీస్ టీస్—దిల్‌షాద్,కోబా—తారక రామ, [illegible]—ఫర్‌హీన్, ప్రశాంత్. పర్వేకే పీచే—[illegible]. ఆలీబాబా 40 చోర్—వెంకటరమణ. కభీకభీ —షహీన్. సిక్‌బార్ ఫిర్—రామకృష్ణ 35. అగ్రిమెంట్— జమ్మద్, సత్య. సాదీ సాన్‌కే—సప్ప35. కర్జ్—సంతోష్ 70. భూల్ సకీనా— నవ్‌రంగ్. ఆశా—కిశోర్ సినిమా. ధర్మా— బాలాజి. డాన్—శిష్మహల్. హం సహి సుధరేంగే—సూరజ్. కర్తవ్య — మినర్వా. అలిష్ — కల్పన.

ఇంగ్లీషు : కోమా—సంగీత్. దికార్—ప్లాజా. ఎపిస్ ఆఫ్ ఏక్షన్—టివోలి.స్ట్రేంజర్స్ ఆన్ ఎ ట్రెయిన్—స్టెర్లింగ్. ది స్పైహూ లవ్‌డ్ మి—లిబర్టీ. సూపర్ సానిక్‌మాన్—శ్రీనివాస. ఇంటర్నీస్ ఆఫ్ కంపిలి— లైట్ హౌస్.

మలయాళం : స్వీట్ సిక్స్‌టీన్—క్రీం లాండ్.

ఉదయం సినిమాటి

తెలుగు : గూటిలోని రామచిలుక — వెంకట రమణ. శంకరాభరణం— నుంజ. మాభూమి— సుదర్శన్ 35. సీతారాములు— లత.చుట్టాలున్నారు జాగ్రత్త — సంగం. కిలాడిక్రిష్ణుడు —సుదర్శన్ 70. గయ్యాళి గంగమ్మ — రాజేశ్వర్. కలిమిలేములు— శాంతి. ఎదురులేని మనిషి— సంధ్య. లవ్‌ఇన్‌సింగపూర్ — వెంకటేశ్. నర్తకి. జగన్ జెట్టీలు — బసంత్ దొంగదుమారలు—కల్పన.

కన్నడం : విజయ్ విక్రమ్— సాగర్.

హిందీ : సాసన్‌కో అనేగో — ఫర్‌హీన్. తరానా— సంగీత్. సీతారా — సంతోష్. నయ్యా—సప్ప. అప్నే పరాయే— దిల్‌షాద్. మన్‌కా ఆంగన్—లిబర్టీ. దోబదన్—జమ్మద్. జర్మానా—కిశోర్. జాన్‌పాబర్‌హై— ప్రశాంత్ ఆస్మేస్పాన్‌నే—నవ్‌రంగ్. హీరాపన్నా — మినీ పారెస్. చిన్‌ఫేహమ్‌తేరే—అశోక్.

తమిళం : కన్నిల్ తెరియుం కదైగల్—నటరాజ, శ్రీనివాస. అవర్ అప్పడిత్తాన్—టివోలి. ఉదిరి పూక్కల్—సారద్రాజ,స్ట్రెర్లింగ్

మలయాళం : స్వీట్ సిక్స్‌టీన్—షహీన్.

అధిక ధరలపట్ల ఆందోళన

(1వ పేజీ తరువాయి)

విజయవాడలో ఇటీవల జరిగిన ప్రజాప్రదర్శన రాష్ట్రవ్యాపిత బంద్ విజయవంతం గావడంతో ప్రజలు ధరల పెరుగుదలపట్ల ఎటువంటి అభిప్రాయంతో ఉన్నారో, రైతుల సమస్యలు ఏలా ఉన్నాయో వ్యక్తమవుతోందన్నారు.

ఈనాడు దేశంలో అప్పులేని రైతు లేడనీ, పంటల బీమాపథకం ప్రవేశ పెడతామని అనేకసార్లు చెప్పినప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగాని, మంత్రిగాని చర్య తీసుకోలేదని ఇందిరా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి విమర్శిస్తూ రైతుల దుర్భర స్థితిని చూచైనా వెంటనే పంటల బీమా పథకాన్ని ప్రవేశపెటాలన్నారు.

శ్రీమతి రాజమణిదేవి (ఇం. కాం.) బ్లాక్ మార్కెట్ చేస్తూ మేము ఇందిరాకాంగ్రెస్ వారం అని కొందరు అంటున్నారనీ, ఎవరు బ్లాక్‌మార్కెట్ చేస్తున్నారో వారిని గమనించి తగిన చర్యలు తీసుకోవలసిన అవసరంఉందనీ అన్నారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా,రైతుల సమస్యలపట్ల అఖిలపక్ష సంఘం ఈనెల 24వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌జరిపి, ఉభయ సభల సభలో ప్రతిపక్షాలవారు పికెటింగ్ జరిపి సభలు జరక్కుండా చేసేటట్లుచేసి ఈ విషయమై ఆలాతాటి కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర అభ్యర్థనను తెలియజేశారు.

ఇందిరాకాంగ్రెస్‌కు ఎన్నికలలో నోట్లు, వోట్లు రావాలని, అందుచేత వారు గుత్తవ్యాపారస్తులను, దొంగవ్యాపారస్తులను ప్రోత్సహిస్తుందని ఆయన నిరూపించారు.

ఒకవైపు మిల్లులను, మండుల ఉత్పత్తి కర్మాగారాలను, పంచదార పరిశ్రమను ప్రభుత్వం రద్దుకోవాలని శ్రీ మహేంద్ర సూచించారు.

ప్రస్తుత పరిస్థితులలో కొనసాగితే రైతాంగం పన్నులను, రుణాలు వసూళ్లను చెల్లించడానికి నిరాకరించే పరిస్థితి ఏర్పడగలదని ఆయన హెచ్చరించారు.

శ్రీ పి. వి. చలపతిరావు (భా. జ. పా.) రైతాంగం పన్నులు, రుణాలు మాఫీ చెయ్యాలని కోరారు. కనీసం పక్షంలో రైతుల సమస్యలపై ఆందోళన చేస్తున్నవారిపై దమనకాండ చేయడం సమంజసమా అని ప్రశ్నించారు.

వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ రేట్లను తగ్గించాలనీ, సంటర్, పశువుల పీటా పథకాలు ప్రవేశ పెట్టాలనీ, నిత్యావసర వస్తువుల పంపిణీ వ్యవస్థను పటిష్టపరచాలని ఆయన కోరారు.

మరమ్మతులకోసం సిమెంట్‌ను అంద

గంటల పంచాంగం

1980వ సం. సెప్టెంబరు 27 శనివారం

శ్రీ క్రోధ నామ సం. భాద్రపద బహుళ తదియ ఉ. 6—25, ఏష్య మిథున రా.3—12, భరణి రా.10—51, వర్జ్యం ప. 9—58 ల 11—24 కు.

1980వ సం. సెప్టెంబర్ 28 ఆదివారం

బహుళ పంచమి రా. 12—30, కృత్తిక 8—48, వర్జ్యం ప. 9—50 ల 11—18 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకుమికి
పరాయణము సరవు ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధనామసం. భాద్రపద బహుళ తదియ శనివారం

యుద్ధం తెచ్చిన సమస్య

ఇరాక్, ఇరాన్‌ల యుద్ధం తీవ్రం కావటంలో ఈ ప్రాంతం శాంతి భద్రతల సమస్యమాట అటుంచి, చమురులేక పెట్రోలు సరఫరా సమస్య పెద్దదవుతోంది. చమురు విషయంలో భారత దేశానికి ఇరాన్ అండగా నిలిచిందని ఎందరో అనుకున్నారు. ఎంత సుహృద్భావం వున్నప్పటికీ ఇరాన్ ప్రస్తుతం యుద్ధంలో మునిగివుంది కనుక అన్నట్లు చమురు సరఫరా చేయలేక పోతుంది. ఇది ఇలాగ వుండగా చమురు వెలలు ఇంకా పెరిగే సూచనలు కొట్టవచ్చినట్లు కనపడుతున్నాయి. పెట్రోలు ధరలు ఇంకా అధికం అయితే భారతదేశంయొక్క విదేశీమారకం పరిస్థితి మరింత చెడిపోతుంది. అస్సాం సంక్షోభంవలన భారత దేశంలో చమురుకొరత ఎక్కువ అవుతోంది. ఈ సంగతి ఆర్థిక పరిస్థితికి సంబంధించిన అన్ని రకాల చర్యలలోనూ ప్రస్ఫుటం అవుతోంది. అస్సాం సమస్య ఒక విధంగా విదేశాలవారు సృష్టించిన సమస్యే. ఇరాక్ ఇరాన్‌ల మధ్య యుద్ధం భారతదేశంవంటి దేశాలు కోరితే ఆగేది కాదు. అమెరికా, రష్యాలవంటి రాజ్యాలే ఇందులో కలుగజేసుకొనాలని కొందరి అభిప్రాయం ఇరాన్ మరొకదేశం పెత్తనాన్ని సహించే స్థితిలో లేదు. ఇరాక్‌ని పాలించే వారు సయితం అధిక సాహసంతోనే వ్యవహరిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇరాన్ ధోరణి బాగా మారిపోయి. తోటి మహమ్మదీయ దేశాలతో సన్నిహితంగా వుండటానికి ప్రయత్నించడం మొదలు పెట్టింది. ఇరాక్‌ని పాలించేవారు అమెరికాతో సంబంధాలు పెంచుకున్నట్లు కూడా చెప్పబడుతోంది. సౌదీఅరేబియా, ఇస్లాం సంరక్షణ బాధ్యతని బాగా తన మీద వేసుకున్న దేశం కాబట్టి ఆ దేశాన్ని పాలించేవారు తమతో స్నేహంగావున్న వారితో కలిసి ఇరాన్‌కి వచ్చి చెప్పటానికి ప్రయత్నించవచ్చు. ఇరాక్ మీద వత్తిడి వంటిది తీసుకు రావటానికి ఇతరులు పూనుకోవచ్చు. ఏది ఏమైనప్పటికీ ఇరాన్, ఇరాక్‌ల మధ్య యుద్ధం ఆపేందుకు అందరూ గట్టిగా ప్రయత్నించాలి. భారతదేశం తటస్థ విధానాన్ని అనుసరించే దేశాలలో అగ్రస్థానం వహిస్తోంది, యుద్ధం జరుగుతున్నచోట ఎందరో భారతీయులు వున్నారు. వారిలో కొందరు ఇప్పటికే ప్రాణాలు కోల్పోయారు. మిగిన వారి క్షేమానికి కావలసిన ఏర్పాట్లు చేయించే బాధ్యత భారతదేశం మీద వుంది. ఈ విషయంలో భారతప్రభుత్వం వెంటనే ప్రయత్నాలు మొదలుపెట్టాలి. అగ్రరాజ్యాలుగా పిలుపబడేవి ఇతరుల మధ్య వైరాలని కొన్ని సందర్భాలలో ప్రోత్సహించవచ్చు. ఇటువంటి విధానాలకి భారతదేశం అడ్డుపడాలి.

కుటుంబ నియంత్రణ మహిళల ప్రాథమిక హక్కు: శ్రీమతి గాంధి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 26: కుటుంబ నియంత్రణ వివాదానికి అతీతమయిన అంశంగా వుండాలని ప్రధానమంత్రి శ్రీమతి గాంధి ఢిల్లీ దూరదర్శన్‌తో జరిపిన ఒక గోష్ఠిలో సూచించారు. కొన్ని పార్టీలు, వర్గాలు గత కొద్ది సంవత్సరాలుగా దీనికి వ్యతిరేకంగా సాగిస్తున్న విపరీత ప్రచారం పట్ల విచారం వెలిబుచ్చారు.

కుటుంబ నియంత్రణ ఒక మత వర్గాన్ని నిర్మూలించి వేస్తుందని, వారి జనాభా తగ్గిపోతుందని ఈ వర్గాల వారు ప్రచారం చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు సచ్చజెప్పడం ద్వారా ఈ సమస్య పరిష్కరించాలని ప్రభుత్వం విశ్వసిస్తుందని, బలవంతపు చర్యల ద్వారా కాదని, పునరుద్ఘాటించారు.

"కుటుంబ సభ్యుల సంఖ్య పెరుగుదల పరిమితం చేయడానికి ఒక సూత్రం ప్రజా వసరాలను తెలపేర్పడం, సూచన రంగాలను తెలపడం. ఉదా: పంజాబ్‌లో వ్యవసాయం ఎంతో అభివృద్ధి చెందింది. కేరళలో అక్షరాస్యత చాలా ఎక్కువ. ఈ రెండు చోట్ల జనవాల సంఖ్య చాలా తగ్గింది.

కుటుంబ నియంత్రణ అధికార కార్యక్రమంగా చేపట్టిన మొదటి దేశం భారత్. అయితే ఇది మహిళల ప్రాథమిక హక్కు అన్న సంగతి గుర్తిస్తున్నాను. ఎందుకంటే నవమోసాలు మోయడం, కనడం, పిల్లల్ని పెంచడం భారం అంతా స్త్రీ పైనే వుంటుంది. కాని నిజానికి వారి అభిప్రాయం ఏమిటో తెలుసుకోకుండానే వ్యవహరించడం జరుగుతున్నది."

మనసినిమాలు

హీరో దెబ్బ
(రు10ల బహుమతిపొందిన రచన)

మన సినిమాలో హీరోకి ఎంతపెద్ద దెబ్బ తగిలినా కట్టుకట్టిన నెంటనే నయమవుతుంది. అదే దెబ్బ విలన్‌కి తగిలితే చనిపోవడం జరుగుతుంది.

—కురుపూడి రవిబాబు, గొల్లలమామిడాడ.

దారుణ హత్య

కర్నూలు, సెప్టెంబర్ 26: కొత్తాబు పట్నం, కొత్తాపం గ్రామానికి చెందిన శ్రీ కొమ్ము అల్లయ్య అనే వ్యక్తిని మరో ఏడుగురు వ్యక్తులు మారణాయుధాలతో దారుణంగా హత్య చేసినట్లు తెలుస్తోంది. [పా. వ.]

మాఊరి సమస్య

[ఈ క్రింది 'మాఊరి సమస్య'పంపిన వారిందరికీ ఒక వెలలోజు పాటు ఆంధ్రపత్రిక వంపుతాము. సౌకర్యాన్నిబట్టి విజయవాడ—హైదరాబాదు ఎడిషన్‌లలో దీనిపై ఒకటి వంపగలము. ఈ సమస్య పోస్టు కార్డులపైనా మాత్రమే వ్రాసి పంపవలెను.]

కోనేరుగారి పల్లి

మాఊరిలో ఇళ్లలో కరెంటు వీధి రులలో పనిలేకుండా దీపాలు వెలుగుతున్నాయి.

కె. ధనంజయ, కోనేరుగారిపల్లి, కొత్తపేట పోస్టు, వయా పుల్లంపేట, రాజంపేట తాలూకా, (కడప).

పూసలపాడు

మాఊరికి రోడ్ సౌకర్యం లేదు.

బి. కృష్ణయ్య, పూసలపాడు, సిరివురం, (కనిగిరి) పోస్టు, (ఖమ్మం).

ఆడమెల్లి

మాఊరి హరిజనవాడలో బడిలేదు.

బి. రాజారావు, ఇడి.ఎస్. బి. అడిషెల్ట్, (వ. గో. జి.)—534433.

దురితాఘ నివారిణి - దివ్య గోదావరి

(నిన్నటి తరువాయి)

ఈ అంత్యం పుష్కరాలు గోదావరి ఉభయపార్శ్వ తీరాలో ఉన్నప్పటికీ తీర్థయాత్రిక జనులు ప్రధాన దివ్యక్షేత్ర స్థిత పుణ్య తరముల జేరి అనుస్నాతవగా వస్తూన్న సాంప్రదాయికి కర్మలను ఆచరిస్తారు. స్వామి కార్యం స్వకార్యం సిద్ధించే మార్గాన్ని ఏర్పరచుకుంటారు. అందుకుగాను దివ్య క్షేత్ర పుణ్యతీర్థంగా తెలుగుదేశంలో "ధరపురి క్షేత్రం" అమరైంది.

"ధర్మపురి" (కరీంనగర్ జిల్లా) దివ్య నారసింహ క్షేత్రంగా పవిత్ర గోదావరీ పుడ్యతీరవగా తపో భూమిగా వైధిక ధర్మ నిర్మానుషాన వాటికగా యాత్రా కేంద్రంగాను అనాది నుండి ఆగద్విఖ్యాత మైంది.

నేటికిని నూతన దంపతులు అనుకూల దాంపత్య జీవిత సిద్ధి కొరకు ఈ గుండంలో స్నాన మాచరించు ఆచారమున్నది. సత్యవతి విగ్రహము సర్పకార విగ్రహములు ఈ గుండం వద్ద నెలకియున్నవి. నృసింహాలయమునకు దక్షిణ దిశలో ప్రత్యేకంగా సత్యవతి గుడి గోచరించును. ఇది అతి పురాతన మందిరము ఈ మందిర ప్రాంగణమున "ఇనుక స్తంభ" మున్నది. అది సత్యవతీ దేవీ శీలమును శంకించిన ప్రజాసీకానికి తన ప్రాతివ్రత్య ప్రభావం చూపుటకు సాక్ష్యంగా దోసిలితో ఇసుక పోసి స్తంభము జేసెనట. నేడు ఈ స్తంభ మండపము దేవుని సేవలకు వేదిక ఐంది.

గోదావరి యందు పవిత్ర తీర్థములు దర్శిత ప్రాక్తములై అనంభ్యాకములైనవి. బ్రహ్మకుండం, యమగుండం, చక్రగుండం, వసిష్ఠగుండం, దేవసరోవరం శివస్థవతతి మొదలైనవి. కలుషపావన కథా విలసితములైనవి. అవియే బ్రహ్మ, రుద్ర, గౌతమాదులు తమ శాప విమోచనానికి చేసిన తపోనిష్ఠాన వాటికలు.

ధర్మపురి పురాణ ప్రసిద్ధ దైవ క్షేత్రమని చెప్పుకోటానికి మూలాయాలై అద్యాయాలో విరచితమైన బ్రహ్మాండపు పురాణాంతర్గత" — "ధర్మపురీ క్షేత్ర మహాత్మ్యం" (సంస్కృత తాళ పత్ర (గంధం) శిలా శాసనాలు అత్యంత సనాతన దేవ మందిరాలు మహకవుల కావ్యాలు శతకాలే ప్రత్యక్ష తార్కాణాలు పూర్వయుగంలో "ధర్మవర్మ" అను మహారాజు దండ కారణ్యభాగమైన ఈ ప్రదేశమున తన మాచరించి భగవంతుని ప్రసన్నుని గావించుకొని ధర్మ మార్గమున ప్రజలను పాలించి నందున ఈ క్షేత్రానికి "ధర్మపురి" అను పేరు కల్గినట్లు ధర్మపురి క్షేత్ర మహాత్మ్యమున వర్ణితమైనది. ఇచటి యిలవేల్పు శ్రీలక్ష్మీ నృసింహ భగవానుడు— ఈ నారసింహుడు నిలువెత్తు సాలగ్రామ మూర్తి, నీలమేఘ శ్యాముడు— వామన ఆక పీఠుడు. యోగాసనాసీనుడు. దశావతార ప్రభా భాసితుడు. శాంతాకారుడు. వామ భాగమున లక్ష్మీదేవీ సనారుడై భక్త ప్రహ్లాదునకు భక్తిమార్గమును ప్రబోధించు మున్నాడు. భక్తజన పారిజాత కల్పవృక్షమై భక్తులతో ఆరాధింపబడుచున్నాడు.

ఈ మందిరమునకు తూర్పున కొంది దూరంగా బ్రహ్మ తపస్సు చేసిన సరోవరం "బ్రహ్మ పుష్కరిణి" కోనేరు అను పేరుతో విరాజిల్లుతున్నది. ఇది విశాలమైనట్టిది. ఒక ఎకరం చతురపు వైశాల్యంతో, శిలాసోపాన పరంపరలతో, మద్యవారిదితో రాతిమండప నిర్మాణంతో పుర మధ్య మణి వలె యుండి యాత్రిక జనులకు ఆకొట్టుకొనుచున్నది. ఈపుష్కరిణిలోనికి శ్వేత వరాహ తీర్థ నుండి భూగర్భ మార్గాన నీరు ప్రవహించును. వీడవ మెట్టు వరకు నీరు వచ్చినంతనే పుష్కరిణి నేలమట్టంలోనికి రాతి తూము నుండి ఎత్తైన పురవీధుల ద్వారా గోదావరి లోనికి నీరు ప్రవహించును. ఇది భారతీయ పురాతన వాస్తుశాస్త్ర ప్రావీణ్యానికి మచ్చుతునక. ఈ పుష్కరిణిలో ప్రతి సంవత్సరం పాల్గుణ మాసంలో పదిరోజులు జరుగు శ్రీలక్ష్మీనృసింహ స్వామివారి కల్యాణోత్సవ సమయమున (జాతర) శ్రీస్వామివారి డోలోత్సవ, తెప్పోత్సవ కార్యక్రమములు కనుల పండువుగా కాన్పించును. యాత్రిక జనంతో పుష్కరిణి క్రిక్కిరిసిపోవును.

నృసింహాలయమునకు ఈశాన్య భాగమున ఎత్తైన శిఖరంతో శ్రీరామ లింగేశ్వరాలయం దృగ్గోచరమవుతుంది. గర్భాలయంలోని సైకత లింగం దండకారణ్యమున కేతెంచిన శ్రీరామచంద్రుని చే ప్రతిష్ఠింపబడినదని ప్రతీతి. ఈ ఆలయమున సప్తమాతృకలు, కుమార స్వామి, నవచండికలు, మహిషాసుర మర్దని, విగ్రహాలు కొన్ని ఏకశిలా ఫలక శిల్పాలలో శిల్పకళ ఉట్టి పడునట్టు ప్రత్యక్ష మవుచుండును. ఇక్కడ విప్పెశ్వర మందిరము ప్రభావ పూరితమైనట్టిది. ఎత్తైన విగ్రహం. సామాన్యంగా ఇంతటి విగ్రహం మన దేవాలయాలలో కనుపించదు. అర్తులకు అవద్యాం దవుడుగా సేవింపబడుచున్నాడు.

ధర్మపురీ క్షేత్రమున దాదాపు 40 నలబది వరకు దేవాలయములు వీధి వీధికి సంచాయతనములు, శ్రీరామాంజనేయ విగ్రహములు పురాతన వాస్తు శిల్పంతో దర్శన మిస్తూ యాత్రికులను భక్తి పారవశ్యమున ముంచెత్తును.

ఈ ధరపురీ తీరము వేదశాస్త్రములకు నిలయము, సర్వమత సహిష్ణతకు నువేలము. ధార్మిక ఆధ్యాత్మిక కార్యకలాపములకు ఆలవాలము.

యాత్రికులకు బస్సుల రాకపోకల సౌకర్యము, తిరుమల తిరుపతి దేవస్థానం వారి ధర్మశాలలు, గోదావరిలో మండపములు, దైవ దర్శనములకై గాను తగిన ఏర్పాటు చేయబడుచున్నవి. ఆసేతు హిమాచల పర్యంత మహాసదుల పుష్కర యోగ నిమిత్తంగా యాత్ర చేయు ఆస్తిక భక్త జనులంతా సంప్రీభావంతో ఈ పన్నెండు రోజులు గోదావరి అంత్య పుష్కర సమయమున పుష్కర నవత మనగురువు గారు మనకు సమర్పించు అనంతపుణ్య ఫలముల గైకొని కన్యారాసి గతుడై గోదావరిని వీడి కృష్ణవేణికి తరలి పోవు శుభ సందర్భమున పుష్కరు నకును ధర్మపురి గోదావరీ తీరము నుండి కృజ్ఞతాభి వందనములతో వీడ్కోలు సమర్పిద్దామను సంకల్పంతో అందరికీ మనవి చేయడమైనది.

(అయిపోయింది)

—అవధానుల వీరభద్రశర్మ.

బ్రహ్మ పుష్కరిణి తెప్పోత్సవం

లేఖలు

నిరుద్యోగం పోవాలంటే....

ఆర్యా, ఈనాడు ప్రపంచ దేశాల్లో మన దేశానికి గుర్తింపుకు గల కారణం 60 కోట్ల దాటిపోతున్న మన జనాభా. మన దేశానికి స్వాతంత్ర్య మొచ్చి మూడు దశాబ్దాల మూడు సంవత్సరాలు అవుతోంది. మన భారత జాతిని యావత్తు కలవర పెట్టే దురదృష్ట కరమయిన సమస్య ఈ నిరుద్యోగ సమస్య.

మన రాష్ట్రంలో 1972 సం. లో నిరుద్యోగులయిన పోస్ట్ గ్రాడ్యుయేట్స్ 4,118 అయితే, 1978 ఏప్రియల్ వరకు 13,705 అని లెక్కలు చెపుతున్నాయి. నిరుద్యోగ సమస్య ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలందు నానాటికి పెరిగిపోతున్నదనటానికి ఇదొక ప్రత్యక్ష నిదర్శనం.

కళాశాలల్లోను, యూనివర్సిటీల్లోను నేర్పబడే 'విద్యలు' ప్రజలకు ఉపయోగపడే విధంగా వృత్తి సంబంధమయిన విద్యలను ప్రవేశ పెట్టిన ఎడల ఇటు నిరుద్యోగ సమస్యను తీర్చటమే కాకుండా అటు దేశంలోని పారిశ్రామిక రంగాన్ని కూడా అభివృద్ధి పరిచిన ట్లవుతుంది. విద్యను వృత్తికి, సాంఘిక అవసరాలకు అనుగుణంగా వుండే విధంగా రూపొందించిన ఈ సమస్యను కొంత వరకు తీర్చినట్లే. పేపర్లో పడిన ప్రతి ప్రకటన చూస్తూ చూడంగానే అప్లికేషన్‌తో అప్లైచేసి ఆ తర్వాత ఆఫరికి ఉద్యోగాలు రాక నిరుత్సాహపడి, నిరాశ నిస్పృహలతో జీవితాలను గడిపే యువతరం ఎందరో ఉన్నారు. ఆ విధంగా కాక ప్రతిఒక్కరూ (కాకపోయినా) ప్రభుత్వమువారు కల్పించిన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ స్కీమ్స్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ తదితరమైన అవకాశాలను సద్వినియోగ పర్చుకునే సదుద్దేశంతో తమ స్వశక్తిపై నిలబడగలిగే ఆత్మ స్థైర్యమూ ధైర్యమూ ఏర్పరచుకోవడం అలవరిచినవాడు ఈ నిరుద్యోగ సమస్యను మరికొంత తీర్చినట్లే కదా!

జలమూత్రం వెంకటరామకృష్ణప్రసాద్
గుడివాడ, డోర్ నెం. 9/274, గౌరి శంకరపురం, (కృష్ణా)

మన దేశంలో....

ఆర్యా, మన దేశంలో విలయ తాండవం చేస్తున్న అధిక ధరలు ఇలాగే పెరిగిపోతే చాలామంది పేద ప్రజలు భుక్తి కోసం ప్రాణాలైన నిడుస్తారు. లేక ప్రాణాలకైనా తెగించి దొంగతనాలు చేస్తారు.

పోలీసు స్టేషనులో స్త్రీల మాన భంగాలు సిగ్గు సిగ్గు. దేశాన్ని రక్షించవలసిన పోలీసువారే ఇలా వంటరిగా ఉన్న ఆడపిల్లలను బలాత్కారము చేస్తుంటే వారికి ప్రభుత్వము జైలు శిక్ష విధించి, జైలులకి మహారాజులలా రాజ భోజనము పెట్టినట్లు పెట్టి వారిని విడుదల చేస్తున్నారు. ఆ విడుదల అయిన కయిదీ మళ్లీ అలాంటి దవుర్భాగ్యపు పని చేయడనుటలో నమ్మకము. అలాంటి వారిని వెనుకటి రోజులలో ఉరితీసేవారు. వారు ఈ రోజులలో ఆంబోతులను వేసినట్లు జైళ్లలో మేపుతున్నారు.

కోనేరు రవీంద్రనాథ్, వీరవల్లిపాలెం—523175.

పార్టీ ధోరణి

ఆర్యా, కాంగ్రెసు —ఐ ప్రభుత్వం పట్ల మార్క్సిసు పారీ మెతక విధానాన్ని అవలంబిస్తున్నది. తాము (మార్క్సిసు పారీ) అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను కూలద్రోయకుండా ఉండడానికి వీలుగా దోరణిని అవలంబిస్తూ ఉన్నదనడంలో సందేహం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెసు—ఐ ప్రభుత్వాన్ని కూలద్రోయడం పట్ల ఆరు ప్రతిపక్షాలతో కూడిన ఆలయెన్స్‌కు ఆసక్తి లేదంటూ మార్క్సిస్ పారీ నాయకుడు శ్రీ నంబూద్రిపాద్ చేసిన ప్రకటనలు పారీ దోరణికి మచ్చుతునక అయివున్నది.

దీని శారంగపాణిఅయ్యంగార్, అవనిగడ్డ—521 121.

నెలకు 150 గ్రాములు

ఆర్యా, జిల్లాలో కోటా పంచదార పంపిణీని సక్రమంగా నిర్వహిస్తున్నామని జిల్లా అధికారులు ఎన్ని ప్రకటనలు చేసుకున్నా మా గ్రామంలో కోటా పంచదార పంపిణీ అస్తవ్యస్తంగానే ఉన్నది. తూర్పు గోదావరి జిల్లా రాయవరం తాలూకాలో మా అనవర్తి ఏకైక పెద్ద గ్రామం. ఇక్కడ జనాభా సుమారు ఇరవయి అయిదు వేలు పైచిలుకు ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులు, బ్యాంకు సిబ్బంది, ఉపాధ్యాయులు, సైనిక ఐ. టి. సి. కార్మికులు మొత్తం మూడు వేలమంది దాకా ఉంటారు. మునిసిపాలిటీగాని, తాలూకా కేంద్రంగాని, కాదనే నెపంతో అధికారులు మా గ్రామస్తులకు తమకు తోచిన విధంగా పంచదార ఇస్తున్నారు.

ఈ సంవత్సరం జనవరి నుంచి జూలై వరకు కేవలం రెండుసారులు మాత్రమే పంచదార యిచ్చారు. మరి మిగతా నెలల కోటా ఏమయిపోయిందో ఆ భగవంతుడికే తెలియాలి. మొన్న ఆగస్టులో కార్డులను పంపిణీ చేశారు. వాటి ప్రకారం కుటుంబ సభ్యులనుబట్టి తలకి నెలకు 150 గ్రాములు ఇస్తారు. అది నెలలో కనీసం మూడు రోజులు కూడా సరిపోదు. ఇక అటువంటప్పుడు కార్డు లెందుకు? కోటా ఎందుకు? గొప్పగా పంపిణీ చేస్తున్నామని జిల్లా సప్లయి అధికారి, జాయింట్ కలెక్టర్లు ప్రకటించుకోవడం దేనికి? అదే పట్టణాలలో కాకినాడ, రాజమండ్రిలలో కార్డుపై 5, 6 కె. జి. లు కూడా ఇస్తున్నారు. ఈ దారుణం మా వూరికేనా? జిల్లా అంతా ఉందా? అందువల్ల కనీసం కుటుంబానికి ఆదాయాన్ని బట్టి కనీసం 2 కేజీల పంచదార యిప్పించమని కోరటం దురాశ కాదు.

ఎస్. వెంకటరెడ్డి, మెయిన్‌రోడ్, అనవర్తి, రాయవరం తాలూకా (తూ.గో.)

దొంగతనాలు

ఆర్యా, విజయవాడ, హైదరాబాదు నగరాల్లో ఇటీవల దొంగతనాలు పెచ్చు పెరిగిపోయినట్లు వార్తలు తెల్పుతున్నాయి. ఒకే రోజున హైదరాబాదు, విజయవాడ నగరాలలో దాదాపు యాభయి వేల రూపాయల దొంగతనం జరిగింది. అంతేకాకుండా ఈ నెల 5వ తేదీన విజయవాడలో బ్యాంకు ఆవరణలో ఐదు వేలు, హైదరాబాదులో చలనచిత్రనిర్మాత దగ్గర నుండి ముప్పయి మూడు వేలూపాయలు దొంగిలించబడ్డాయి. ఈ దొంగతనాలలో దొంగలింత వరకూ పట్టుబడలేదు. ఈ దొంగతనాలన్నీ వింత వింత పద్ధతులలో జరుగుతూండడం గమనించదగ్గ విషయం. పేపర్ కెక్కిన వార్తలు మాత్రమే ఇవి. పేపరు కెక్కనివి ఇంకా ఏమయినా ఉన్నాయేమో తెలియదు.

విజయవాడలో రాబోయే కృష్ణా పుష్కరాల సమయంలో దొంగతనాలు విరివిగా జరగటానికి అవకాశాలు హెచ్చుగా ఉన్నది. కావున అధికారులు పుష్కరాల సమయములో దొంగతనాలు జరగకుండా తగిన చర్యలు ముందుగానే తీసికోవాలి. అంతే కాకుండా విజయవాడ, హైదరాబాద్ నగరాలలో ఇంతవరకు జరిగిన దొంగతనాలలో దొంగలను సాధ్యమైనంత త్వరగా పట్టుకోవాలి. లేని పక్షంలో అధికారుల వైఫల్యాన్ని అలుసుగా తీసుకుని పుష్కరాల సమయములో దొంగలు ఇంకా విజృంభించే ప్రమాదం ఉన్నది.

టి. వి. శ్రీనివాసరావు, టి. సత్యప్రసాదరావు, అండలూరు, భీమవరం తాలూకా, (ప. గో.)

సమ్మెలు! సమ్మెలు!

"ఏయ్ దిగవయ్యా బండి. దిగండి అందరూ. మా బస్సు పోదు. అని బెదిరిస్తూ కండక్టర్ కిందికి దిగిపోయాడు. డ్రైవరు బ్రేక్ వేసి కండక్టరుని అనుసరించాడు. ఇద్దరూరోడ్డుప్రక్కనున్న చెట్టు క్రిందబీడీలుకాల్చుకుంటూబాత్‌రిర్ నడుపుతున్నారు. బస్సు నడి రోడ్డుమీద వచ్చేపోయే బళ్లకి హెచ్చరికచేస్తున్నట్లు గంభీరంగా నిల్చునిఉంది. కళ్లూ నోళ్లూ అప్పగించి చేసేది లేక ప్రయాణికులు బస్సు దిగారు. శక్తిఉన్న వాళ్లు కొందరు నడిచి, కొందరుఆటోరిక్షాలు పట్టుకునిపోయారు. కొందరు నెత్తిన గుడ్డ వేసుకుని మండుటెండలో మొండికెత్తి నిల్చున్నారు. ఏమిటి రభస అంటారా? ముగ్గురు కాలేజీ స్టూడెంట్సుముందునుంచి లోపలికి వచ్చారట! కండక్టర్ వాళ్లని దిగి వెనక నుంచి రమ్మన్నాడట! వాళ్లు దిగలేదట! కండక్టర్‌గారికిఆగ్రహంవచ్చి 'స్ట్రైక్' అన్నాడు. కొంతసేపయాక అటూ ఇటూ వచ్చిపోయే బస్సులలో ఉన్న కండక్టర్లూ డ్రైవర్లూ ఘోరనమహాచారం తెలుసుకుని బస్సులు తోరణం కట్టినట్టు నడిరోడ్డుమీద ఆపేశారు. మరికొంత సేపటికి ఇద్దరుపోలీసు అధికారులూ, ఒక మంత్రి పుంగవుడూ (ప్రతి శాఖకీ ఒక నచివసత్తముడు ఉంటాడుగా) పదిమంది పోలీసులూ వచ్చి కండక్టర్లనూ డ్రైవర్లనూ గడ్డాలు పుచ్చుకుని బ్రతిమాలి, ఏవేవో హామీలు ఇచ్చి, ఆముగ్గు స్టూడెంట్సునీ కస్టడీలోకి తీసుకున్నాక బస్సులు కదిలాయి. ఎలా ఉందంటారు ఈ దశ!

'ఎంతయ్యా! వంకాయ కిలో!'

'రూపాయిన్నర—'

'రూపాయిన్నరా? మరో మాటఉందా?'

'పోయా పో. వంకాయ తినే మొగనేనా లుంది? పో. . .'

'కొంచెం మర్యాదగా చెప్పవయ్యా.'

'పోరా. . . మర్యాద నీ మొగానికి. పొమ్మంటే నీకుకాదా? చదివిన గాడిద'

కొనే ఆసామీ చికాకుపడి 'నోరు లిస్తగా రానీ, నువ్వే చేస్తున్నావ్ కూరగాయల వ్యాపారం జాగ్రత్త! . . .'

అంతే—బంద్ — గొల్లున పోష. కూరగాయలన్నీ మూటలు కట్టేసి కూర్చోవడం. ఏమిటీ రభసంటారా? స్ట్రైక్.

వప్పు, ఉప్పూ, నూనె, నెయ్యి, పాలు అన్నీ ఆకాశంమీద తిరుగుతున్నట్లే ఉన్నాయంటవెలు. కొనేవాడిని తినేవాటం నేర్చుకున్నారు వ్యాపారులు. వీటిని తెలుసుకునేనాథుడెవడు? ఆహార శాఖామంత్రి అని ఒక పెద్ద మనిషి ఏమి చేస్తున్నట్లు? ఏమో? ఉంటే ఆ దైవానికే ఎరుక.

'అదేమిటి స్టేషనులో రైలు తగలబడిపోతూందే. ఎందుకో?

ఆ కాలేజీ విద్యార్థి సంఘం సెక్రటరీ రైలెక్కుతూ కాలజారి క్రిందపడ్డాడట. నిజానికి దెబ్బతగల్లేదు. తోటి విద్యార్థులకు తెలిసింది. మూకమూకలుగా వచ్చి అప్పుడే వచ్చి నిల్చిన రైలుమీద పెట్రోలు పోసి తగలబెట్టుతున్నారట! అంతేకాదయ్యా అసలు కారణం వేరే ఉంది. స్టైన్స్ లెక్చరర్ ఒక స్టూడెంటుని ప్రయోగశాల నుంచి పొమ్మన్నాడట! సిగరెట్టు కాలుస్తూంటే. దానికి నిన్నంతా క్లాసుల నుంచి బైటికి వచ్చేసి యివాళ రైళ్లు తగలబెట్టడం, బస్సుల మీద రాళ్లు విసరడం చేయనారంభించారు. అదిగో మా మూక చూడు. వీళ్లకి సానుభూతి చెప్తూ ఇంకో కాలేజీ స్టూడెంట్సు స్ట్రైక్ చేసిగోలచేస్తూవస్తున్నారు. అంతాకలిసి సెక్రటేరియట్‌కి వెళ్లి మంత్రిగారికి ఫిర్యాదుచేస్తారట— స్టైన్స్ లెక్చరర్ క్షమాపణచెప్పాలని! ఎలా ఉందంటారు ఈ సోకడ!

'ఎవరయ్యా వీరంతా రోడ్డు కూళీల్లాగున్నారు? అవును. వాళ్లకి రోజు కూలీ తలకిపదిరూపాయలివ్వాలని, రోజుకిఅయిదు గంటలే పని చేస్తామనీ మేస్త్రీకి చెప్పారట! అది నావల్ల కాదన్నాట్ట కంట్రాక్టరు. దాని మీద వాళ్లు పని సగంలో విడిచి కార్పొరేషన్ కమిషనర్‌తో చెప్పడానికి వెళ్లుతున్నారు. బహు బాగా ఉందయ్యా!

ఇదేమిటయ్యా రోడ్డన్నీ చెత్తా చెదారమున్నూ— స్వీపర్లు ఏమయారు?

'సమ్మె చేస్తున్నారు మూడు రోజుల నుంచి. వారానికి రెండు రోజులు సెలవూ, ఇప్పుడిచ్చే జీతం మూడింతలుగా చెయ్యాలి. లేకపోతే పనికిరామునని కమీషనరుకి నోటీస్ ఇచ్చారట. దాని ఫలితం ఇది.

ఇళ్లకి వన్నులు ఎక్కువవేసి ఇళ్లకి జీతాలు ఎక్కువ చేస్తే యీబాధ ఉండదే. ఆరోగ్య శాఖామాత్యులు కల్పించుకోవాలి త్వరగా. వారికేమిటి బాధ! ఈ వూరికి రోడ్లు ఉన్నాయనీ, రోడ్ల ప్రక్క ఇళ్లు ఉన్నాయనీ, ఇళ్లలో మనుషులు ఉన్నారనీ వారికి మంచినీరూ, మంచి గాలీ రావాలనీ ఆమంత్రిగారికిఒకసత్యం కల్పించకలిగాలికదా!

ఏమిటి చెప్పమంటావు—ఇక నాలుగు రోజులుపోతే ఇళ్లలోఉన్న ఇల్లాండ్రందరూ మహాపతివ్రతలై (సత్యభామ మహా పతివ్రత లెండి) సమ్మె చేస్తారు గాబోలు.

ఆ మాట గట్టిగా అనకు— చస్తాం.

ఇంతకీ ఒక మాట. బ్రిటిషు వారి పరిపాలనలో ఈ సమ్మెలు వచ్చాయా? ఎందుకువస్తాయి? అప్పుడు మనం అస్వతంత్రులం. ఇప్పుడు మనం స్వతంత్రులం. అందువల్ల అంట్లుతోమే మనిషి దగ్గర నుంచి సమ్మెచేసే హక్కు ఉంది. ఇంకొక్క మాట చెప్పేదా? అది జీవరహస్యంసుమా! మన పరిపాలనకి సింహాసనాల మీద నూర్చున్న పెద్దలు సంఘసంక్షేమం కోసం స్వతంత్రులుగా వ్యవహరించ లేక ఆయా పార్టీ కటకటాల వెనక బంధిరులై వూపిరి తీసుకోలేక వేగుతున్నారయ్యా— తెలిసిందా! స్వస్తి ప్రజాభ్యః

—యామిజాల.

దినఫలం

27-9-80 శనివారం

శక సం. 1902 ఆశ్వయుజం—5

మేషం: ఉత్తమ ధనదాయక దినం. ఆశించిన విధంగా ద్రవ్యం చేతికందే సూచన గలదు. యంత్ర సంబంధం, భారీ వ్యాపారమైతే అనుకూల ఫలప్రదాయక దినం. ఆరోగ్య లోపం లేదు.

వృషభం: కళారంగంలో క్రీడారంగంలో, రచనా జగత్సంలో చాలమందికి అనుకూల దినం. మాతృవాసకాశా లుండగలవు. అప్రయత్నంగా ధనాదాయం గల దినం.

మిథునం: మీరు చేసే వ్యాపారంలో, మీ ఉద్యోగంలో, మీరు నిరంతరంగా సాగించే వృత్తిలో ప్రగతి గల దినం. దూర బంధువుల నుండి శుభవార్తా శ్రవణం గల దినం.

కర్కాటకం: ఆరోగ్య లోపం లేదు. ఆదాయంలో అంతకన్నా లోపం లేదు. ఏదో ఒక విధంగా ధనంబ్ది గల దినం. పేరు ప్రతిష్టలు అతిశయింపగల దినం.

సింహం: మీ ఆరోగ్యంలో లోపం కనిపిస్తుంది. నూతన విషయాలు అనేకం తెలిసి కోగలరు. కళారంగంలో, కొంతవరకు అవకాశా లున్నాయి.

కన్య: చాల శ్రమకరమైన దినం. ఉద్యోగంలోనివారు, చేసిన పనే మరలా చేయవలసి ఉంటుంది. వ్యాపారంలో అనుకోని యిబ్బందులు తటస్థమవుత

భద్రతా మండలి అత్యవసర సమావేశానికైవాల్ హీం సూచన

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబరు 26:

ఇరాన్—ఇరాక్ సాయుధ సంఘర్షణ గురించి చర్చించడానికి భద్రతామండలి అత్యవసర సమావేశం జరగాలని సమితి కార్యదర్శి శ్రీ కుర్ట్ వాల్డ్‌హీం సూచించారు. ఈ పోరాటం అంతర్జాతీయ శాంతి భద్రతలకు ప్రమాదం తెచ్చిపెట్టగలదని హెచ్చరించారు.

మండలి అధ్యక్షులు శ్రీ తాయెబ్ స్లిం పేర వ్రాసిన లేఖలో ఉభయ పక్షాలు పోరు విరమించాలని చేసిన విజ్ఞప్తి ఫలించకపోగా జలం, నాయు, భూమార్గాలలో పోరాటం ఉధృతమయిందని తెలిపారు. విపరీత ప్రాణ నష్టం జరుగడమే గాక, ఆస్తివిధ్వంసం కూడా చాలా ఎక్కువగా వుందని పేర్కొన్నారు.

బొర్రంషార్ స్వాధీనం

ఇరాన్‌లో చమురు ఉత్పత్తి ప్రాంతంలో గొప్ప విజయం సాధించామని ఇరాక్ ప్రకటించింది. ఇరానియన్ సేనలు లొంగిపోవాలని కోరింది.

సరుకుల ఎగుమతి దిగుమతులకు ప్రసిద్ధి గాంచిన బొర్రంషార్ రేవును ఇరాక్ సైన్యం పట్టుకున్నది. ఈరేవుకోసం రెండురోజులు భీకర సమరం సాగింది. కాని ఇరాన్ ఈవార్త నిజం కాదని తెలిపింది. షాట్ఎల్ జలమార్గం వెంట 40 కి. మీ. ప్రాంతం తమ సైన్యధీనమయిందని బాగ్దాద్ రేడియో వెల్లడించింది.

అమెరికా రష్యాల తాటస్థ్యం

ప్రస్తుత పోరాటంలో తటస్థంగావుండడం అవసరమని అమెరికా రష్యాలు అంగీకరించినట్లు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ ఎడ్మండ్ మస్కీ మూడుగంటలపాటు శ్రీ గ్రోమికోతో చర్చించాక విలేఖరులకు చెప్పారు. రెండుదేశాలు కూడా భద్రతా మండలి అత్యవసర సమావేశం జరగాలని భావిస్తున్నట్లు విశదం చేశారు. పోరాటం వెంటనే విరమించడానికి తగిన ప్రతిపదిక గురించి వూహించడం కష్టమని సూచించారు.

అమెరికా, రష్యాలు మధ్యవర్తిత్వం నెరపుతాయా? అన్న ప్రశ్నకు సమాధానమివ్వడానికి నిరాకరించారు.

పోరు విరమించాలని కోరుతూ శ్రీ ఖొమేనికి శ్రీ సద్దాం హుస్సేన్‌కు లిబియా నాయకులు కర్నల్ ముమార్ గడాఫి సందేశాలు పంపారు. ఈ పోరు కొనసాగింపు ఇస్లాం శత్రువులు లాభిస్తుందని హెచ్చరించారు. ఈ ఆసి ప్రాణనష్టాలు జెరూసలెం విముక్తికోసం ఇజరిగితే ఎంతో బాగుండేదన్నారు.

క్షేమంగా స్వదేశం చేరుకున్న 800 మంది భారతీయులు

ఇరాన్—ఇరాక్‌ల మధ్య పోరాటం ప్రారంభమయాక 5 వేల మంది స్వదేశీయులు ఇరాక్—కువైట్ సరిహద్దులదాటి వచ్చారు. ఇంకా చాలా మంది అబ్దాలి క్రాసింగు వద్ద నిలిచిపోయారు. వారు సరిహద్దులు దాటడానికి అనుమతికై వేచి వున్నారు. ఇలా పారిపోయివస్తున్న వారిలో 250 మంది ఇటాలియన్లు, మరికొందరు రష్యన్లు—జపానీయులు, జర్మన్లు, కెనడియన్లు, డేనిష్‌వారు కూడా వున్నారు.

800 మంది భారతీయులు ఇరాక్—కువైట్ సరిహద్దులను దాటి క్షేమంగా ఇవ్వరకు వచ్చారు. వారిలో చాలా మందిని తయా కంపెనీల యజమానులు అద్దెకుతీసుకున్న విమానాలద్వారా స్వదేశానికి పంపివేశారని బ్రహీన్‌లో భారత దౌత్య ఉద్యోగులు వెల్లడించారు.

పారిస్‌లో ఇరాన్ దౌత్యాధికారి శ్రీ ఆలిబని ఫతేమీ విలేఖరులతో మాట్లాడుతూ ఇరాక్ సేనలు ఇరాన్ భూభాగం నుంచి వైదొలగితే రాజకీయ పరిష్కారం గురించిన చర్చలకు ఇరాన్ సిద్ధమేనని సూచించారు. అమెరికా, రష్యాలు ఈ పోరులో కల్పించుకోదలచలేదని హామీ నిచ్చినట్లు వెల్లడించారు. ఈ పరిస్థితి దృష్ట్యా రాజకీయ పరిష్కారం త్వరలోనే సాధ్యమని విశ్వసిస్తున్నామన్నారు.

బాణామతి: బాబా రావడానికి అనుమతి: గ్రామస్థుల ఒత్తిడికి పోలీసులొంగుబాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 26:

'బాణామతి'ని నయం చేసే మహత్తుగల బాబామదోమ, పెదమంగళారం గ్రామస్థుల నత్తిడివల్ల మధ్యప్రదేశ్‌నుండి రప్పించటానికి పోలీసులు ఒప్పుకోవలసి వచ్చింది. అయితే 'బాణాపలి' చేసిన వ్యక్తులను మాత్రం బాబా బయటపెట్టే వీలు లేదు.

రంగారెడ్డి జిల్లా కలెక్టరు శ్రీ హెచ్. కె. బాబు నేడిక్కడ ఒక పత్రికా ప్రకటన చేస్తూ ఈ విధంగా తెలియజేశారు. "చేవెళ్ల, పరిగి తాండూరులోని కొన్ని గ్రామాలలో విచిత్రమైన సంఘటనలపై ప్రజలు ఆందోళన చెందుతున్నారన్న సమాచారం తెలిసి సమగ్ర దర్యాప్తు జరిపించాము. ఈ గ్రామాలలో కొందరు పిచ్చివారి మాదిరిగా వ్యవహరిస్తున్నారని, మరికొందరు అసందర్భంగా మాట్లాడుతున్నారని, ఇంకా మరికొందరికి మూర్ఛ వస్తోందని, మరి కొంతమందికి శరీరంపై దద్దుర్లు లేస్తున్నాయని, ఒక వ్యక్తి తలక్రిందులుగా నడుస్తున్నాడని తెలిసింది. ఎర్రగడ్డలోని ప్రభుత్వ మానసిక రోగ చికిత్సాలయం డాక్టర్లను, కొంతమంది నిపుణులను, జిల్లా వైద్య అధికారిని, ఆర్. డి. వోను. పెదమంగళారం, రేగడి, బానాపూర్ పంపాము. పెదమంగళారంలో వివాహితురాలైన ఇద్దరు బాలికలకు మతిస్థిమితం లేదని, వీరిలో ఒకరికి నాలుగేండ్లుగా మూర్ఛలు వస్తున్నాయని తేలింది.

భానాపూర్‌లో బాణామతికి గురయినట్లు చెప్పబడే 11 మంది, దోమలో 17 మంది మతి చలించిన వారేనని, ఇదివరలో వారు చికిత్స పొందినా పూరిగా నయంకాలేదన్నారుజువయింది. వీరికి ఆస్పత్రిలో చికిత్స చేసే వీలు వుందని నిపుణులు చెప్పారు. కలెక్టరు స్వయంగా పెద్దమంగళారం వెళ్ళి అందరినీ ఎర్రగడ్డ ఆస్పత్రిలో చేర్పించవలసినదిగా సలహా ఇచ్చారు.

భానాపూర్ లోని 11 మందిని ఆస్పత్రిలో చేర్చారు. కాని పెదమంగళారం, దోమ గ్రామాలలో బాణామతికి గురయిన వారి బంధువులు ఇందుకు ఒప్పుకోలేదు.

"స్థానికంగా వున్న భూతవైద్యుల చేత పూజలు చేయించినా ఫలితం లేకపోవడంతో మధ్య ప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందిన బాబాను గ్రామస్థులు ఆహ్వానించారు. బాబాపేరుతో పెద్ద మొర్తాలు వసూలు చేశారు. అయితే బాణామతి చేసిన వారిని వెల్లడిస్తే చంపేస్తామని బాబాను కొంతమంది బెదిరించారు. ఇది జరిగితే అల్లర్లు జరుగవచ్చునన్న భయంతో బాబాను పోలీసు సూపరింటెండెంట్ మధ్యప్రదేశ్‌కు పంపేశారు. అయితే బాబా అక్కడవున్నప్పుడు మాత్రం బాణామతికి గురయిన వారి పరిస్థితి కొంత మెరుగయిందని, బాబాను మళ్లీ రప్పించాలని ప్రజలపట్టుబట్టారు. 'బాణామతి' చేసిన వారిని వెల్లడించడం జరుగదని, ఈ విషయంలో శాంతి, భద్రతల సమస్య ఏర్పడదని స్థానిక నాయకులంతా హామీ ఇచ్చారు. అప్పుడు మధ్యప్రదేశ్‌నుండి తిరిగి బాబాను రప్పించేందుకు పోలీసులు ఒప్పుకున్నారు."

"ఈ గ్రామాలలోని పరిస్థితులను జిల్లా అధికారులు, ఆరోగ్యశాఖ అధికారులు పరిశీలిస్తున్నారు."

మార్కెట్ ధరలు

హైదరాబాదు, సెప్టెంబర్ 26,

హైదరాబాదు మార్కెట్‌లో నేటి ధరలు ఈ విధంగా ఉన్నాయి:

ఉల్లిపాయలు		
సాంబారు (కొత్తవి) 2వరకం	రు.	220.00
,, (పాతవి) 1వ రకం	రు.	255.00
బస్తీ	రు.	[illegible]
పర్భణీ	రు.	188.00
పచ్చివి	రు.	100.00
తెల్లవి	రు.	150.0
మొక్కజొన్న (లోకల్)	రు.	118.00
రాగులు	రు.	100.00
సజ్జలు	రు.	100.00
కందులు	రు.	280.00
శనగలు	రు.	390.00
ఉలవలు	రు.	125.00
పెసలు	రు.	300.00
అముదాలు	రు.	290.0
నువ్వులు (కొత్తవి)	రు.	480.00
మిర్చి మేలురకం	రు.	560.0
పొట్టిరకం	రు.	430.00
పసుపుకొమ్ము పొట్టిరకం		310.00
పొడుగు రకం	రు.	200.00
ఉల్లిపాయలు	రు.	50.00
ధనియాలు	రు.	350.0
చింతపండు	రు.	875.00
బెల్లం—అనకాపల్లి రకం	రు.	500.00
మెడక్ రకం	రు.	430.00
మీరాలం మండి		
అలుగడ్డలు	రు.	16.50
టమాటోలు	రు.	8.50
బెండకాయలు	రు.	15.00
వంకాయలు	రు.	18.00
పచ్చిమిర్చి	రు.	10.50
సబ్జి మండి		
టమోటోలు	రు.	10.50
బెండకాయలు	రు.	17.00
వంకాయలు	రు.	18.00
పచ్చిమిర్చి	రు.	8.50
హిస్సాంగంజి (హోండా మార్కెట్)		
అలుగడ్డలు	రు.	16.00
టమోటోలు	రు.	10.00
బెండకాయలు	రు.	13.00
వంకాయలు	రు.	12.00
పచ్చిమిర్చి	రు.	8.00
అరటిపళ్ళు పచ్చివి గెం	రు.	14.00
ఆపిల్ 100 కి		
రాయల్ డెలిషియస్	రు.	80.00
రాయల్ సీడ్లాస్	రు.	80.00

మూలశంకకు తరగని పుష్కలమైన హెడన్‌సా విరేచనముతో చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స అవసరములేదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు పడుతుందా? అమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిణామములకు దారి తీసి-శస్త్రచికిత్స తప్పనిపరిస్థితి కలుగుతుంది. నకాలంలో హెడన్‌సాలో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన జర్మను మూలశంక విరేచనము. 108 దేశాలలో వైద్య లందరూ శిఫారసు చేస్తున్నారు! హెడన్‌సాలో ఉండే అమోఘమైన మందులు శీఘ్రంగా గుదాన్నిచ్చి బాధను దురదను శమింపజేస్తుంది-విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు.

గమనించండి నకాలంలో హెడన్‌సా చికిత్స చేసుకుంటే ముందు శస్త్రచికిత్స అవసరముండదు!

3627 TG

గ్రోమికో-మస్కీ చర్చలు

న్యూయార్క్, సెప్టెంబరు 26:

ఐరోపాలో అణ్వస్త్రాలను పరిమితం చేసే విషయము ప్రాథమిక సంప్రదింపులు ప్రారంభించడానికి సంబంధించి, అమెరికా రష్యాలు మధ్య ఒక అనధికార కుదిరినట్లు అమెరికా విదేశాంగమంత్రి ఎడ్మండ్ మస్కీ వెల్లడించారు.

ఉభయ దేశాల నాయకులు అక్టోబరు 13న జెనీవాలో సమావేశమవుతారు.

అమెరికా విదేశాంగమంత్రి, రష్యా విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోతో జరిపిన చర్చల ఫలితంగా అంగీకారం కుదిరింది. అయితే అజెండా విషయంలో అంగీకారం కుదిరినట్లు లేదు.

మస్కీ దాదాపు మూడున్నర గంటల సేపు గ్రోమికోతో చర్చలు జరిపారు. ఈ చర్చలలో ఇరాక్, ఇరాన్ యుద్ధం, తూర్పు పశ్చిమ దేశాల సమస్యలు కూడా ప్రస్తావనకు వచ్చాయి.

ఐరోపాలో ఉభయ దేశాలకు గల మీడియం రేంజి మిసైల్స్ గురించే ప్రధానంగా చర్చలు జరుగాలని అమెరికా వాదించింది. అయితే ఐరోపాలోను, చుట్టుప్రక్కల అమెరికా విమానాల్లో వోడల్లో వున్న అణ్వస్త్రాల సమస్యతో జోడించి దీనిని చర్చించాలని రష్యా వాదించింది.

ప్రొసిక్యూటర్‌ను నియమించే అధికారం కలెక్టరుకు లేదు: కర్నూలు సెషన్స్ జడ్జి తీర్పు

కర్నూలు, సెప్టెంబరు 26:

గోర్లగుట్ట హత్యల కేసులో ప్రాసిక్యూటరుగా శ్రీ ఎన్. శ్రీరాములు వ్యవహరించడం చట్టబద్ధం కాదని, కనుక చెల్లదని నిందితులు కటపాని రామిరెడ్డి తదితరులు తెలిపిన అభ్యంతరం సక్రమమేనని డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీ జగన్నాథరావు తీర్పు నిచ్చారు.

జిల్లాలో సెషన్స్ పని పేరుకుపోయిందని, 26 మాసాలుగా ప్రభుత్వం పబ్లిక్ ప్రాసిక్యూటరునే నియమించ లేదని ఇక నయినా విచారణలో వున్న కైదీలకు ఇబ్బంది కలుగకుండా రెగ్యులర్ పబ్లిక్ ప్రాసిక్యూటరును నియమించాలని మానించారు.

శ్రీ శ్రీరాములు తమకు అదనపు బాధ్యత వప్పగించబడిందని, శ్రీ ఎం. పుల్లారెడ్డి సదవీకాలం 1978 జూలైలోనే ముగిసిందని, అందువలన కలెక్టరు తమను నియమిస్తూ జారీచేసిన ఉత్తర్వును ప్రభుత్వం ధృవ పరచిందని వాదించారు.

కాని క్వాస్మాలి సెక్షన్ 24 క్రింద ఇన్‌చార్జి ప్రాసిక్యూటర్‌ను నియమించే అధికారం గాని, సెషన్సు కేసులో వాదించాలని ఆదేశించే అధికారంగాని కలెక్టరుకు లేదని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు. గవర్నరు మాత్రమే ఉత్తర్వు జారీ చేయాలని వివరించారు.

ఈ హత్యలు 1979 మే 27వ తేదీన జరిగాయి. కర్నూలుకు వస్తున్న బస్సును గోర్లగుట్ట వద్ద ఆపి 7 గురిని బయటకు లాగి హత్య చేసినట్లు నిందితులపై ఆరోపణ చేయబడింది. వారి తరపున న్యాయవాదులు శ్రీయుతులు టి. చంద్రశేఖర రెడ్డి, ఎన్.నాగేంద్రదాసరెడ్డి, డి. పి. సుబ్బన్న, వెంకోబరావు వాదించారు.

ప్రియునికి విషమిచ్చి చంపిన నేరానికి జీవిత ఖైదు

నాగపూరు, సెప్టెంబరు 26:

అనువత్రిలో చికిత్స పొందుతున్న ప్రియునికి విషం ఇచ్చి చంపిన నేరానికి సుషుమా వాయుడు అనే 22 ఏండ్ల యువతికి అడిషనల్ సెషన్స్ జడ్జి శ్రీ డి. యు. ఖాన్ జీవిత ఖైదు విధించారు.

అసలు కథ: ప్రియుని పేరు రాజకుమార్ జైన్ అనే షకీల్ అహమద్. ఇరువురూ వివాహం చేసుకోకపోయినా దాంపత్య జీవితం గడుపుతున్నారు. సుషుమ పెండ్లికి వత్తిడి చేసింది. కాని రాజకుమార్ నిరాకరించాడు. 1978 డిసెంబరు 15న టీ తయారు చేస్తుండగా అతనికి శరీరంపై కాలి బొబ్బ లెక్కింది. మేయో ఆసుపత్రిలో చేర్చారు. 17 రాత్రి అతని పరిస్థితి విషమించింది. వాంతులు చేసుకున్నాడు. ఆపిదప చనిపోయాడు.

డాక్టర్ల నియామకాలు: మంత్రి మదనమోహన్ వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26:

సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాలలో వైద్య పట్టభద్రులను నియమించడానికి అభ్యర్థులను ఎంపిక చేసే సంఘం 475మందిని సిఫార్సు చేసిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలమంత్రి శ్రీ ఎ. మదన్‌మోహన్ చెప్పారు. శాసన మండలిలో శ్రీ వి. రామారావు శ్రీమతి కుముద్ నాయక్, శ్రీ కె. ఎల్. మహేంద్ర ప్రశ్నోత్తరాల అనంతరం గురువారం ఈ విషయాన్ని సభలో ప్రస్తావించగా మంత్రి పై విధంగా చెప్పారు.

గతంలో వైద్య పట్టభద్రులను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఎంపిక చేయగా రాష్ట్ర ఉభయ సభలలో అన్ని పార్టీల సభ్యులు విమర్శ చేశారనీ, దావిపై ప్రభుత్వం ఇందుకై ఎంపిక సంఘాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని మంత్రి వివరించారు.

ఈ సంఘం ఎంపికచేసిన అభ్యర్థులలో తమ అభ్యర్థులుగానీ, ముఖ్యమంత్రి అభ్యర్థులు గాని లేరని మంత్రి స్పష్టం చేశారు.

ఎంపిక సంఘం అభ్యర్థులయోగ్యతపైననే ఎంపిక చేసిందనీ, శాశ్వత ప్రాతిపదికపై ఈ అభ్యర్థులను ఎంపిక చేశామని మంత్రి చెప్పారు.

అతివాది అరెస్ట్

హైదరాబాద్, సెప్టెంబరు 26:

కొన్నవరం గ్రామంలో చాలకాలంగా అజ్ఞాతంగా మసలుతున్న అతివాది శ్రీ కాసరపుదాజే షామ్‌ను ఈనెల 22వ తేదీన పోలీసులు అరెస్టు చేసి, రెండు నాటుబాంబులను,విప్లవ సాహిత్యాన్ని స్వాధీనపరచుకొన్నారు.

[హి. స.]

ఎయిడెడ్ విద్యా సంస్థలలో జీతాలు: ప్రతిపక్షాల డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 26:

ప్రభుత్వ సహాయం పొందే విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులకు బాంకుల నుండి నేరుగా జీతాలు ఇచ్చే విషయంలో గురువారం శాసన మండలిలో పలువురు ప్రతిపక్ష సభ్యులు తమ ఆందోళనను వ్యక్తపరిచారు.

ఇటువంటి విద్యాసంస్థలలో పనిచేసే ఉపాధ్యాయులకు నేరుగా జీతాలు ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందనీ, అయితే ఇందుకుసంబంధించిన మరికొన్ని విషయాలపై వారం రోజులలో చర్చలు జరిపి ఒక నిర్ణయం తీసుకొంటామని విద్యాశాఖామంత్రి శ్రీ భవనం వెంకట్రామా రెడ్డి తెలియజేశారు.

ఉపాధ్యాయులు యాజమాన్యాల చేతుల్లో ఇబ్బంది పడకుండా ఉండడం, అదేవిధంగా విద్యా సంస్థల శ్రేయస్సును కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం ఉన్నదని మంత్రి చెప్పారు.

శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అడిగిన ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకుమంత్రి సమాధానం చెబుతూ పై విషయాలు చెప్పారు.

ఉపాధ్యాయులు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా జరుపుతున్నారనీ, వారు బాంకులనుండి నేరుగా జీతాలు కావాలని కోరుతున్నారనీ, వచ్చేనెల జీతాలలోనే వారికి నేరుగా జీతాలు ఇస్తారా అని శ్రీ పి. భుజంగరావు అడిగారు.

ఉపాధ్యాయుల ప్రవర్తనా నిబంధనావళికి సంబంధించిన ఒప్పందాలతో ముడిపెటకుండా వారికి ఈనెల నుండి బాంకుద్వారా జీతాలు ఇచ్చేలాలని శ్రీ ఎం. జె. మాణిక్ రావు కోరారు.

ఈ విషయమై ఈనెలలోనే చర్చలుజరపగలమని, సభ్యుల సూచనలుకూడా చర్చలో పరిశీలించగలమని విద్యామంత్రి చెప్పినప్పటికీ సంతృప్తి చెందక శ్రీయుతులు డి. శివరామరాజు, ఎం. జె. మాణిక్‌రావు మంత్రిపై ప్రశ్నల వర్షం కురిపించారు.

"జీతాలు చెల్లించబడతాయి" అన్నిమంత్రి శ్రీ వెంకట్రామారెడ్డి చెప్పారు.

అంతకుముందు ప్రధాన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, పూర్తిగా ఆర్థికసహాయంపొందే పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు బాంకుల ద్వారా జీతాలు చెల్లించే పథకంక్రింద రెండు ఒప్పందాలు తీసుకోవడం అవసరమన్నారు. ఒకటి ప్రభుత్వానికి, యాజమాన్యం మధ్య, మరొకటి యాజమాన్యం. సిబ్బందిమధ్య కుదుర్చుకోవలసి ఉన్నదన్నారు.

అగ్ని ప్రమాదం

అనంతపురం, సెప్టెంబరు 26:

పెనుకొండ తాలూకా కె. లోచర్ల గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించింది. 11 గుడిసెలు దగ్ధమయ్యాయి.

పెనుకొండ తాశీల్దారు శ్రీ మాసుమ్‌పీర ఈ గ్రామానికి వచ్చారు.

అగ్నిప్రమాద బాధితులకు ఒక్కొక్కరికి రు. 150 నగదు సహాయం అందజేశారు.

టీచర్లకు బహుమతులు ఇచ్చే విధానం: మంత్రి వివరణ

హైదరాబాదు, సెప్టెంబరు 26:

రాష్ట్ర బహుమతులను 1973 నుండి 78 వరకు 123 మంది ఉపాధ్యాయులకిచ్చినట్లు రాష్ట్ర విద్యాశాఖమంత్రి శ్రీభవనం వెంకట్రామారెడ్డి నేడు శాసన సభలో తెలియజేశారు.

కాంగ్రెస్(ఐ)సభ్యుడు శ్రీ వెంకట్రామయ్య పక్షాన మంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో పై విషయం తెలిపారు.

రాష్ట్ర కమిటీలో ముగ్గురు సభ్యులున్నారని, దీనిలో వైస్ ఛాన్సలర్ లేరనీ, వైస్ ఛాన్సలర్‌లలో నామినేట్ కమిటీ ప్రొఫెసర్ శ్రీ సూరి భగవంతం చైర్మన్ అని ఆయన తెలిపారు.

బహుమతుల నిర్వహణలో పక్షపాతమేమీ లేదనీ, ప్రిన్సిపాల్, సీనియర్ టీచరు, ప్రొఫెసరు మొదలైన వారికివ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

స్థానికంగా ఉపాధ్యాయులు చేసిన సేవ, అతని విద్యార్హతలు, విద్యార్హతలను అభివృద్ధి నరచడంలో అతని ఆసక్తి, విద్యార్థుల పట్ల అతని ప్రేమ, సాంఘిక కార్యక్రమాలలో అతనిపాత్ర, పాఠశాలకు అతను బదిలీ సేవ, మొదలైన అంశాలను పరిశీలించి బహుమతి ఇవ్వడం జరుగుతున్నట్లు మంత్రి తెలిపారు.

రొయ్యల ఎగుమతి

ఆంధ్రప్రదేశ్ మత్స్యసంస్థ జపాన్ అమెరికా దేశాలకు మాత్రమే రొయ్యలను ఎగుమతి చేస్తున్నట్లు రాష్ట్ర లఘు పరిశ్రమలు, మత్స్యశాఖ మంత్రి శ్రీ అగిశం వీరప్ప నేడు శాసనసభలో తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ నడ్డి శోభనాద్రీశ్వరరావు (రోకదల్) ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రపంచ బ్యాంకు సహాయంతో అభివృద్ధి పరుస్తున్న సముద్ర మత్స్యపరిశ్రమాభివృద్ధి ప్రాజెక్టు క్రింద విశాఖపట్టణం, నిజాం పట్టణంలో చేపలరేవు బ్లాస్ట్ ఫ్రీజర్‌ను నెలకొల్పడానికి సంబంధించి ప్రతిపాదనను కూడా ప్రపంచ బ్యాంకుకు పంపినట్లు మంత్రి తెలియజేశారు.

బ్లాస్ట్ ఫ్రీజర్ నెలకొల్పితే ఎగుమతికి తగిన ఉత్పత్తి సాధించడానికి వీలవుతుందని ఆయన అన్నారు.

శ్రీ పూల సుబ్బయ్య, గోవిందరావు (సి. పి. ఐ.), విఠల్ రెడ్డి, (సి. పి. ఎం.) రంగారావు, అనుబంధ ప్రశ్నలకు మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.(హి. స.)

సోడాలన్నీ ఒకే తరహాకి చెందినవి కావు



అందులో కొన్ని విశిష్టమైనవిగా ఉద్భవించాయి

సెవనర్స్ సోడా

స్పెన్సర్ & కం. లిమిటెడ్

S 2835-TEL R

Printed and Published for Nageswara Rao Estate Private Ltd, by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh Hyderabad-29. Editor: S. Radhakrishna Phones 35867 36859

UPSC Advt No. 39

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

1. One Jt Dir, D'te of Millets Dev, Madras, Agri Min. (Post temp likely to continue indef). (Resvd for S.C.).
Pay: Rs. 1300-50-1700. Age: Not exceeding 50 yrs. E.Q: (i) A 2nd Cl Deg in Agri, followed by a 2nd Cl Post-Grad Deg in any field of Agril Sciences, both from a recog Univ or eqv. (ii) 7 yrs' exp in Agronomy or production or principal crops under Indian field conditions etc. & extension of Agril work with spl ref to methods of increasing crop yields.

2. One Asstt Commissioner (Sheep), Agri Min. (Post pmt, apptt initially on temp basis).
Pay: Rs. 1100-50-1600. Age: Not exceeding 40 yrs. E.Q: (i) Deg in Veterinary Sc or Animal Husbandry or eqv. (ii) Advanced trg in Sheep Husbandry or Wool Technology for a period of 12 months in any recog Instn. (iii) About 5 yrs' exp in Sheep/Wool Dev work.

3. One Lecturer (Senior Scale), Commercial Art, College of Art, Delhi Admn, New Delhi. (Post pmt apptt initially on temp basis). (Resvd for S.T.).
Pay: Rs. 700-40-1100-50-1600. Age: Not exceeding 40 yrs. E.Q: (i) 2nd Cl Deg or eqv Dip in Commercial Art. (ii) 3 yrs' professional and/or teaching exp in Commercial Art.

4. Six (Five Immediate+1 Likely) Regional Dirs Grade IV/Dy Regional Dirs/Dy Admin Officers E.S.I. Corpn. (Post temp likely to continue indef).
Pay: Rs. 700-40-900-EB-1100-50-1300. Age: Not exceeding 40 yrs. Relaxable for Govt. servants & also for E.S.I.C. employees. E.Q. (i) Deg of a recog Univ or eqv. (ii) About 5 yrs' exp in a respon capacity in Govt. or Semi Govt. Orgn/Corpn/Govt. Undertaking Local Body or in a Scheduled Bank.

5. One Res Offcr (Engg-Mech), C.W. & P.R.S., Pune, Energy & Irrig Min. (Post temp. likely to continue indef). (Revsd for S.C., failing unresvd).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 35 yrs. E.Q: Deg in Mech Engg or eqv.

6. One Res Offcr (Engg-Civil), C.W. & P.R.S., Pune, Energy & Irrig Min. (Post temp likely to continue indef). (Revsd for S.T.).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 40 yrs. E.Q: Deg in Civil Engg. or eqv.

7. One Chief Inspector of Boilers & Smokes Nuisances, Labour Deptt, Delhi Admn. (Post temp likely to continue indef). (Resvd for SC).
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 45 yrs. E.Q: (i) Deg in Mech Engg or eqv. OR 1st Cl Certificate of competency issued under the Boilers Rules or first class certificates of competency issued by the Transport Min. (ii) 5 yrs' exp in a respon capacity of which not less than 3 yrs' shd be in the Admn of Indian Boiler Act 1923.

8. One Labour Offcr, Farakka Barrage Project, Agri & Irrig Min. (Post pmt).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. E.Q: (i) Bachelor's deg in Arts or eqv with Economics or Commerce or Sociology as one of the subjects. (ii) Post Grad Deg or Dip in Social work or Labour Welfare or Indstrl Relations or Personnel Management or in any other allied subject or eqv. (iii) 2 yrs' exp of Labour Welfare work. Industrl Relations or Personnel Management in an orgn employing substantial labour force.

9. One Architect, Health, Electricity & Works Deptt, Govt. of Pondicherry. (Post temp but likely to continue for 5 yrs).
Pay: Rs. 650-30-740-35-810-EB-35-880-40-1000-EB-40-1200. Age: Not exceeding 30 yrs. E.Q: (i) Deg in Architecture or eqv. (ii) About 3 yrs' professional exp.

10. Two Scientific Asstts (Non-Destructive), National Test House Calcutta, Supply & Rehab Min. (Of the 2 posts, 1 post pmt apptt initially on temp & 2nd post temp likely to continue indef).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. E.Q: Master's Deg in Physics (Pure or Applied) or Deg in Elect Engg or Mech Engg or Metallurgy or eqv.

11. Two Sr Tech Asstts (Aeronautics), O/o the D.G.C.A. (Posts pmt apptts initially on temp basis). (1 post exclusively resvd for ST).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. E.Q: Deg in Aero-nautical Engg or eqv.

12. Three Scientific Asstts (Mech), National Test House, Supply & Rehab. (2 posts pmt apptts initially on temp basis, 1 post temp likely to continue indef). (Temp post exclusively resvd for SC).
Pay: Rs. 550-25-750-EB-30-900. Age: Not exceeding 30 yrs. E.Q: Master's deg in Physics (Pure or Applied) or Deg in Mech Engg/Metallurgy or eqv.

13. Fifty Scientists' 'B' (Mech Engg), R & D Orgn, Def Min. (Posts temp likely to continue). (15 posts resvd for S.C. & 9 posts resvd for ST failing both unresvd).
Note: Selection will be on the basis of a written test to be held in different centres, followed by interview.
Pay: Rs. 700-40-900-EB-40-1100-50-1300. Age: Not exceeding 26 yrs. Relaxable for D.R.D.O. Employees only. E.Q: 2nd Cl Bachelor's Deg in Mech Engg or eqv. Note: (a) All applicants who fulfil the requirements of the post and the conditions stipulated in the Advt. will be required to appear for an objective type written test of 2 hrs duration in Mech Engg. The standard of the test will be of the Bachelor's Deg level in Mech Engg. (b) The test will be held on 10th February, 1981 between 10.30. A.M. to 12.30 P.M. It will be held at the following Centres: AHMEDABAD, ALLAHABAD, BANGALORE, BHOPAL, BOMBAY, CALCUTTA, CHANDIGARH, COCHIN, CUTTACK, DELHI, DISPUR (GAUHATI), HYDERABAD, JAIPUR, JAMMU, LUCKNOW, MADRAS, NAGPUR, PANAJI, (GOA), PATNA, SRINAGAR & TRIVANDRUM, subject to change depending on the circumstances and at the discretion of the Commission. (c) Travelling and other out of pocket expenses for appearing for the written test will have to be borne by the candidates themselves. (d) Candidates are requested to intimate their choice of Centre in which they would like to appear for the test in the candidate's attendance sheet. No subsequent request for change of Centre will be entertained. While sending the attendances sheet they should also submit two identical copies of their recent photographs (size 5 Cm. × 7 Cm. approximately). The attendance sheet is enclosed with the information for candidates (Annexure I). (e) Only those candidates who qualify in the written test will be called for interview. Contribution towards T.A. will be admissible for those called for interview. (f) Applications without the attendance sheet duly filled in or without clear indication of choice of centre or without the photographs will not be entertained. (g) The date and time of written test can be changed at the discretion of the Commission. (h) Application forms and detailed information for this item are available from the Commission's Office only. (i) Candidates should also fill in their postal address for communication in Annexure II.

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS IN UPSC OFFICE: 27.10.1980 (10.11.1980 for candidate abroad and in the Andaman & Nicobar Islands, Lakshadweep, State/Union Territories in the North-E

* పుష్కరి యాత్రికులకు ప్రత్యేక ఆకర్షణ *
28-9-'80 ఆదివారంనుండి ప్రతిరోజు ఉదయం 7 (M M A/c) లో
మధ్యాహ్నం 11 గం. ల ఆటలు కూడా ప్రదర్శింపబడును.





చిత్రసమీక్ష:

కాళి

యువతరపు అభిమాన నటులు రజనీకాంత్, చిరంజీవి పోటా పోటీగా నటించిన సుజాతా ఫిలిమ్స్ వారి రంగుల చిత్రం కాళి లార్జి యూక్షన్ చిత్రం.

చిత్రంలో కొంత కథ ఇది కాళి అనే యువకుడు లారీ డ్రయివరు. అతడికి తన అక్క అన్నా, అక్క పిల్లలు అన్నా ఎంతో యిష్టం. కాళి భావ సోదరుడు కార్మికవ్యతిరేకుడు తన యజమానిని రాజారావ్ చేస్తున్న అన్యాయంతిరగుబాటు చేస్తాడు. రాజారావ్ సోదరుడు పిల్లలికిగుండు చేయించి అవమానిస్తాడు. ఇది తెలిసిన కాళి వెళ్లి రాజారావ్ మనుషులను ఎదుర్కొంటాడు. ఆ సందర్భంలో రాజారావ్‌బంటొకడు మరణిస్తాడు. హత్యా నేరం మోపబడిన కాళి జైలుపాలవుతాడు. రాజారావ్ సోదరుడు, ఆడ పిల్లలు ఇద్దర్ని దారుణంగా హత్య చేయిస్తాడు. జైలు నుంచి తిరిగి వచ్చిన కాళికి అక్క కనిపించదు. రాజారావ్‌పై ఎలాగయినా ప్రతీకారం చేయాలని నిశ్చయం పడతాడు. అతడికి కార్మిక మెకానిక్ జి. కె. అనే యువకుడు పరిచయమవుతాడు.

కాళిగా రజనీకాంత్, జి. కె. గా చిరంజీవి పోటా పోటీగా నటించారు. వారిద్దరి ఎనర్జిటిక్ యుద్ధాలు ప్రేక్షకులకు అవక్తిని కల్గిస్తాయి. రాజారావ్ క్రూరుడు అనితగా సీమ చక్కటి నటనను ప్రదర్శించింది. సీమ మరోపాత్ర కూడా పోషించింది. జి. కె. ప్రియురాలిగా పటాపట్ జయలక్ష్మి రాణించింది. సత్యనారాయణ, గిరిబాబు, కాంతారావు, ప్రసాద్‌బాబు, వెన్నిరాడై నిర్మల, పుష్పలత, ఇతర పాత్రలు పోషించారు. గొల్లపూడివారి మాటలు, వీటూరి పాటలు ప్రాణవ ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతాన్ని సమకూర్చారు.

దర్శకుడు బి. వి. శశి పటాక నన్నివేశం చిత్రీకరణను సమర్థంగా చేశారు. వరద విరాద ఉన్న బోట్ హౌస్‌ను తగులబెట్టడం, గుర్రాలు ఘంటాలలో పిక్కుకోవడం వంటి దృశ్యాలు ఈ చిత్రానికి హైలెట్. చిత్రంలో స్టంట్లు పుష్కలంగా ఉన్నాయి. వైటారు సైకిళ్ల పై సాహసకృత్యాలు కూడా ఉన్నాయి. ఈ చిత్రాన్ని నవయుగవారు ఆంధ్రలో విడుదల చేశారు.

— వి. ఆర్.